




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 04TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 275 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 04 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 275 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు

**పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి**

ముంబై,జనవరి3 మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి.



# అంజన్న దయతో పునర్జన్మ

- విద్యుత్ ప్రమాదం నుంచి కాపాడారు
- గిరి ప్రదక్షిణ సాకారానికి కరసేవ చేస్తా
- అంజన్న కృపతో 2 రాష్ట్రాలు బాగుండాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

జగిత్యాల, జనవరి 3 (అక్షరం న్యూస్)

కొండగట్టు అంజన్న(ఆంజనేయస్వామి) తమ ఇంటి ఇలవేల్పు అని.. గతంలో ఓ విద్యుత్ ప్రమాదం నుంచి ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కొండగట్టు అంజన్న దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో రూ.35.19కోట్ల టీటీడీ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి చాపర్ ద్వారా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్‌టీయూ కళాశాల వద్ద గల హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం పవన్ కొండగట్టు ఆంజనేయస్వామి

➤ మిగతా 2వ పేజిలో..

# సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్

- కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ
- పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి
- శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్



హైదరాబాద్, జనవరి3 (అక్షరం న్యూస్) కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయం లో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళు -నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు

➤ మిగతా 2వ పేజిలో..



# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం**

రాయపూర్,జనవరి3( (అక్షరం న్యూస్)

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు



సూర్యాపేట,జనవరి3 (అక్షరం న్యూస్)

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో






# బర్సే దేవా లొంగుబాటు

- తన సైన్యంతో కలిసి తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన పీఎల్‌జీఏ చీఫ్
- మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజిరెడ్డి, అతడి భార్య సహా 20 మంది సరెండర్

హైదరాబాద్, జనవరి 3 కేంద్రం విధించిన గడువు దగ్గర పడు తున్న కొద్దీ మావోయిస్టుల లొంగుబాట్లు పెరుగుతున్నాయి. తాజాగా మావోయిస్టు పార్టీ కీలక నేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీఎల్ జీఏ) చీఫ్ బర్సే సుక్కా

# బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణా జలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జనవరి3 (అక్షరం న్యూస్) బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం

➤ మిగతా 2వ పేజిలో..



# 2 బిల్లులకు శాసన సభ ఆమోదం



- అందెశ్రీ కుమారుడికి ఉద్యోగం
- క్రమబద్ధీకరించిన నాటి నుంచే తాత్కాలిక ఉద్యోగుల సర్వీసు పరిగణలోకి...
- కవులు, కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు: భట్టి

హైదరాబాద్, జనవరి 3 (అక్షరం న్యూస్)

రాష్ట్ర శాసన సభ శనివారం రెండు బిల్లులను ఆమోదించింది. ప్రముఖ కవి, గాయకుడు దివంగత అందెశ్రీ (అందె ఎల్లయ్య) కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే సవరణ బిల్లు, తాత్కాలిక ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించిన నాటి నుంచి లెక్కలోకి తీసుకునే సవరణ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఉదయం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 'తెలంగాణ (ప్రభుత్వ సేవల నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపాన్ని హేతుబద్ధీకరించడం) సవరణ బిల్లు-2026', 'రెండో సవరణ బిల్లు-2026'లను సభలో ప్రవేశపెట్టారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు వీలుగా సవరణ బిల్లు-2026ను సభ ఆమోదించింది. సిద్దిపేట జిల్లాలోని రేబర్తిలో జన్మించిన అందెశ్రీ 3000 కవితలను రచించడమే కాకుండా.... 'జయ జయహే తెలంగాణ' అనే రాష్ట్ర గేయాన్ని అందించారని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్ర సాంస్కృతిక, సామాజిక పురోగతిలో అందెశ్రీ కీలక

➤ మిగతా 2వ పేజిలో..

# బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణా జలాల జలదోపిడీ

మొదటి పేజి తరువాయి

చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణ శాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

## కాలుష్య పరిశ్రమలపై గట్టి చర్యలు

**మంత్రి కొండా సురేఖ వెల్లడి**

హైదరాబాద్,జనవరి3:చౌటుప్పల్ ప్రాంతంలో పలు ఫార్మా కంపెనీలు కాలుష్యకారకంగా మారుతున్న క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలి గట్టి చర్యలు తీసుకుంటోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. చౌటుప్పల్‌లో 8 పరిశ్రమలకు జరిమానా విధించామన్నారు. మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భహంగా మాట్లాడుతూ...భువనగిరి ప్రాంతంలో 18 పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని, ఎక్కడైనా పరిశ్రమలు వాతావరణాన్ని కలుషితం చేస్తుంటే తమకు ఫిర్యాదు చేయొచ్చని సురేఖ తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. కొండగట్టు, వేములవాడ తదితర ఆలయాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని తమ సర్కారు హయాంలో అభివృద్ధి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సురేఖ అన్నారు. చౌటుప్పల్‌లో పారిశ్రామిక కాలుష్యంపై సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, కొండగట్టు ఆలయాభివృద్ధిపై భారాస సభ్యుడు ఎల్.రమణ ప్రశ్నించగా.. మంత్రి ఈ మేరకు స్పందించారు. ఇకపోతే ప్రత్యేక ప్రస్తావనల కింద సభ్యులు పలు ప్రశ్నలు అడిగారు. మత్స్య సహకార సంఘాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలని భారాస సభ్యుడు బండా ప్రకాశ్ కోరారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో అవినీతి జరిగిందని.. దీనిపై సిట్టింగ్ జడ్జి లేదా సభా సంఘంతో విచారణ జరిపించాలని తీన్మార్ మల్లన్న కోరారు. మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని భాజపా సభ్యుడు మల్క కొమరయ్య విన్నవించారు. ఎంఐఎం సభ్యుడు ఎఫెండీ, భారాస సభ్యులు వాణీదేవి, నవీన్ తదితరులుఅడిగిన ప్రశ్నలనునోట్ చేసుకున్నామని మంత్రి వివేక్ తెలిపారు.

## అసెంబ్లీ వద్ద సోయా రైతుల ఆందోళన

అడ్డుకుని తరలించిన పోలీసులు

హైదరాబాద్,జనవరి3(అసెంబ్లీ వద్ద అదిలాబాద్ రైతులు హడావుడి చేశారు. అసెంబ్లీ లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అధిక వర్షపాతం కారణంగా సోయా బీన్ పంటకు నష్టం వాటిల్లింది. రంగు మారిందని సోయా బీన్ పంటను కొనుగోలు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా రైతులం మంత్రిని కలవడానికి వచ్చామని పేర్కొన్నారు. కేవలం ఐదుగురు రైతులను మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు తేల్చి చెప్పారు. అయితే, 2,80,000 క్వింటాల్ కి పైగా సోయా బిన్ పంటను కొనుగోలు చేయాల్సి ఉంది.. రైతుల దగ్గర నిలువ ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 24,000 మంది రైతులు 72 ఎకరాలలో సోయా బీన్ సాగు చేశారు.

# బర్సే దేవా లొంగుబాటు

మొదటి పేజి తరువాయి

అలియాస్ దేవా, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ఆయన భార్య సహా 20 మంది మావోయిస్టులు శనివారం డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరు అత్యంత అధునాతమైన 48ఆయుధాలను అలియాస్ దేవా, పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేశ్, ఆయన భార్య సహా 20 మంది మావోయిస్టులు శనివారం డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. వీరు అత్యంత అధునాతమైన 48ఆయుధాలను అధునాతమైన 48ఆయుధాలను సైతం పోలీసులకు అప్పగించారు. అంతేకాకుండా.. దళ నిర్వహణ కోసం మావోయిస్టు పార్టీ అప్పగించిన రూ.20 లక్షల నగదును సైతం దేవా ప్రభుత్వానికి స్వాధీనం చేశారు. లొంగిపోయిన మావోయిస్టులు ఇలా నగదును స్వాధీనం చేయడం దేశంలోనే తొలిసారి అని పోలీసులు పేర్కొన్నారు. పీఎల్‌జీఏ చీఫ్ హిడ్మా ఇటీవల ఏపీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన తర్వాత.. ఆ బాధ్యతను దేవా చేపట్టారు. దేవాతోపాటు లొంగిపోయిన వారిలో అతని అంగరక్షకులైన 10 మంది పీఎల్‌జీఏ సైన్యం, కంకణాల రాజిరెడ్డి అతని భార్య ఈశ్వరి(ఏపీ), అర్బన్ పార్టీ సభ్యుడైన దార సారయ్య ఉన్నారు.

### దేవా, హిడ్మాలది ఒకే ఊరు..

దేవా, హిడ్మా ఇద్దరూ ఒకే గ్రామంలో పుట్టినవారు. హిడ్మా ప్రభావంతో 2003లో దేవా మావోయిస్టు పార్టీలో చేరారు. దాదాపు 400 మంది సభ్యులున్న పీఎల్‌జీఏలో ఒక బెటాలియన్‌కు కమాండర్‌గా వ్యవహరించేవారు. ప్రస్తుతం దేవా లొంగుబాటు తర్వాత పీఎల్‌జీఏలో అతికొద్ది మందే అక్కడక్కడ మిగిలి ఉంటారని, వీరంతా కలిపి 60 లోపే ఉంటారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. దేవా వాడుతున్న ఇజ్రాయెల్ తయారీ టావర్ రైఫిల్ ప్రస్తుతం ఏపీ, తెలంగాణ పోలీసుల వద్ద కూడా లేదని, దీనిని కేంద్ర ?భద్రతా బలగాల నుంచి ఎదురుకాల్పుల ఘటనల్లో దక్కించుకుని ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. శనివారం లొంగిపోయిన మావోయిస్టులపై మొత్తం రూ.1.90 కోట్ల రివార్డు ఉందని, ఇందులో తక్షణ సాయం కింద వీరందరికీ రూ.25 వేల చొప్పున నగదు ఇస్తున్నామని చెప్పారు. కాగా, ఆ?ధునిక సాంకేతికత, కమ్యూనికేషన్ సదుపాయాలు మెరుగైన ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ పోరాటం పనిచేయదని, అడవుల్లో మిగిలిన మావోయిస్టులు వచ్చి లొంగిపోవాలని రాజిరెడ్డి కోరారు. కాగా, పీఎల్‌జీఏ బృందాలు పోలీసులకు అప్పగించిన ఆయుధాల్లో అత్యంత ఆధునాతనమైన రెండు లైట్ మెసిన్‌గన్లు, అమెరికన్ తయారీ కోల్ట్ రైఫిల్-1, ఇజ్రాయెల్ తయారీ టావర్ సీక్యూబీ-1, ఏకే 47 రైఫిళ్లు-8, ఇన్సాస్ రైఫిళ్లు-10, ఎస్ఎల్ఆర్‌లు-8, గ్రనేడ్ లాంచర్లు-4, సింగిల్ షాట్ తుపాకులు- 11, గ్రనేడ్స్-2, ఒక ఎయిర్‌గన్‌తోపాటు 93 మ్యాగజైన్లు, 2,206 తూటాలు ఉన్నాయి.

## 2 బిల్లులకు శాసన సభ ఆమోదం

మొదటి పేజి తరువాయి

పాత్ర పోషించారని, ఆయన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే అందెశ్రీ కుమారుడు దత్త సాయిని డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులో నియమించామని తెలిపారు. ఈ నియామకం ఆర్డినెన్స్ ద్వారా జరిగిందని వివరించారు. కవులు, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఇక సభలో ఆమోదం పొందిన 'తెలంగాణ (ప్రభుత్వ సేవల నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరును, వేతన స్వరూపాన్ని హేతుబద్ధీకరించడం) రెండో సవరణ బిల్లు-2026' ప్రకారం... రాష్ట్రంలో పని చేసే దినసరి వేతనం, కాంట్రాక్టు, క్యాజువల్, పార్ట్-టైమ్, గంటల ప్రాతిపదికన పనిచేసే తాత్కాలిక ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించిన నాటి నుంచే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ

హైదరాబాద్,జనవరి3 తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు - నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు.

# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజి తరువాయి

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

# అంజన్న దయతో పునర్జన్మ

మొదటి పేజి తరువాయి

దేవస్థానానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొండగట్టులో 'వాయుపుత్ర సదన్' పేరిట 98 వసతి గదులు, సుమారు 2 వేల మంది హనుమాన్ దీక్ష విరమణ చేసేవిధంగా మండప నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ మాట్లాడారు. గతంలో కొండగట్టు పర్యటన సందర్భంగా వసతి గదుల నిర్మాణం, అభివృద్ధి పనులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, టీటీడీ సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేశానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్‌ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే కర సేవకుడిని అవుతానన్నారు. అనంతరం పవన్ నాచుపల్లి సమీపంలోని బృందావనం రిసార్ట్‌కు చేరుకున్నారు. తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన 148 మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లతో భేటీ అయ్యారు. తర్వాత జనసేన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ జన సైనికులకు అండగా ఉంటానని, ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, బృందావనం రిసార్ట్ దగ్గర పవన్ అభిమానులు ఆందోళనకు దిగారు. తమను రిసార్ట్ లోపలికి అనుమతించాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## తెలుగు మహాసభలకు అంకురార్పణ

**శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం**

గుంటూరు,జనవరి3 మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహా సభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహా సభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభం పాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచతెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

మొదటి పేజి తరువాయి



అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్టిబ్యూట్రరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

## సావిత్రిబాయి పూలే 195 వ జయంతోత్సవం.....,



కరీంనగర్/జమ్మికుంట/ జనవరి 03/అక్షరం న్యూస్ :-

సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారిని, ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు శనివారం రోజున జమ్మికుంట లో అంబేద్కరిస్ట్, కవి, రచయిత మారేపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో బహుజన సామాజిక పరివర్తన వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజరాబాద్ ఏసిపి మాధవి హాజరైనారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంత ఆడపడుచు సావిత్రిబాయి పూర్వికుల మూలాలు నిజమాబాద్ జిల్లా బోధన్, నాందేడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నారు, ఆమెకు 9వ యే టనే 12 సంవత్సరాల మహాత్మ జ్యోతిరావు పూలే తో 1840 లో వివాహం జరిగింది, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త నే మొదటి గురువు ఆయన ప్రోత్సాహంతోనే అక్షరాభ్యాసం చేసి చదువు నేర్చుకొని విద్యావంతురాలైంది అలాగే భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయింది, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారు ని అని అన్నారు, పూణేలో 54 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యకు మహోన్నతమైన కృషిచేసి విద్య అందరిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని అందుకే విద్య ఎంతో అవసరం అని అన్నారు. నేడు స్త్రీలు ఉన్నతమైన స్థానాల్లో అంతరిక్ష పరిశోధనలో ఉన్నారంటే దానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు, అనంతరం మహిళా ఉద్యోగులందర్నీ ఎసిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మెప్మా అధిక్షారి మల్లేశ్వరి, మాజీ మార్కెట్ చైర్మన్, సహకార సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమ రమేష్, పబ్బు భార్గవి, పూదరి రేణుక శివకుమార్, డాక్టర్ వర్ణ, గుంటి సామ్రాజ్యం, మెప్మా అధికారిని మల్లేశ్వరి, బుడిగ శ్రీకాంత్, సాయిని రవి ల తో పాటు ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ ఉద్యోగినిలు లతోపాటు సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## గోపాలపేటలో సిపిఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో సిపిఎం మహిళా సంఘం ఆధ్వర్యంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 94 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం కార్యదర్శి పేరసాని లత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సావిత్రిబాయి పూలే గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, మహిళా సంఘం నాయకులు దొడ్డపిన్ని నారాయణమ్మ, యల్లంకి లక్ష్మి, సూదా తులసమ్మ, రాధా, విజయమ్మ, చెరుకుమల్లి జ్యోతి, పేరసాని పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా తల్లాడ గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ శనివారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీదారా శ్రీనివాసరావు, డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ తల్లాడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్ణాటక రెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నాటి లక్ష్మారెడ్డి తల్లాడ గ్రామపంచాయతీ కార్మికులకుమధ్యాహ్నం అన్నప్రసాదాన్న స్పాన్సర్ చేయటం సంతోషంగా భావిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి దగ్గుల రాజశేఖర్ రెడ్డి, సెక్రటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, తల్లాడ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే వేడుక



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్ :-

మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఎమ్, పి. పి. యస్. కల్వల ప్రాథమిక పాఠశాల లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్ళెం వీరారెడ్డి మాట్లాడుతూ, దాదాపు 200 సంవత్సరాల క్రితం, మహిళలకు విద్య కు దూరంగా ఉన్న సమాజంలో , అణగారిన వర్గాలలో చైతన్యం కలిగించడం కోసం తన భర్త మహాత్మా జ్యోతి బాపూలే సహాయంతో, చదువుకొని,, దాదాపు 150 పాఠశాల లను స్థాపించి, మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, అదేవిధంగా బాల్య వివాహాలు నిర్మూలించి, వితంతు పునర్ వివాహాలను ప్రోత్సహించిన ది అని అన్నారు, ఇంత గొప్ప కృషి చేసిన సావిత్రి బాయి పూలే గారి చరిత్ర ,మరుగున పడి,ఆలస్యము గా వెలుగులోకి వచ్చినప్పటికీ, ఈరోజు దేశ వ్యాప్తంగా ఈమె జయంతి వేడుకలు జరుపుకోవడం మహిళా స్వామ్యానికే గర్వకారణం. కావునా సమసమాజ నిర్మాణానికి, అభ్యున్నతికి, అభివృద్ధి కి మరింత పాటు పడే విధంగా మనమందరం సావిత్రి బాయి బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు స్వరూప, దీప, షెయనాబి, మరియు ఉపాధ్యాయులు గోపి, హరిక్రిష్ణ, క్రిష్ణ, మోహనకృష్ణ, మరియు అంగన్ వాడీ టీచర్స్ ,ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో ఘనంగా సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలు



కరీంనగర్/హుజురాబాద్/ జనవరి 03/అక్షరం న్యూస్:

భారతదేశపు తొలి మహిళా గురువు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కూడలిలో పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా టీచర్లను శాలువాలతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా పూలే సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సావిత్రీ బాయి పూలే జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. మహిళాభ్యుదయం, మహిళా సాధికారత సాధనలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయ మని అన్నారు. చివరి శ్వాస వరకు ప్రజా సేవలోనే గడిపిన సావిత్రీ బాయి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఎన్నో అవమానాలు, అవరోధాలను దాటుకుని భర్త సహకారంతో మహిళల కోసం విద్యాలయాలు స్థాపించి వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, పూలే జయంత్యుత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్, సందెల్ల వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు మాచర్ల నరేష్, రాజేష్, సందీప్, రాజేందర్, బీమోజు సందానందం,బండారి సదానందం, సొల్లు సునీత, నాగమణి, సమ్మయ్య ముదిరాజ్, మార్తరవీందర్ , ఖాలీద్ హుస్సేన్, గడప రాజు, రవీందర్, వేణుగోపాల్, వేల్పుల రత్నం, ఉపాధ్యాయురాలు దేవిక, దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3/ వైరా (అక్షరం న్యూస్)

జై జై వాసవి శనివారం వైరా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన%ౌ%పెద్దలు వనమా విశ్వేశ్వరరావు సమక్షంలోహాజరైన సభ్యులు అందరూ కలసిస్థానిక వాసవి కళ్యాణ మండపంలో

వాసవి క్లబ్ వైరా ను నిర్వహించుటకు తీర్మానించడం జరిగిందని తెలిపారు దీనికి గాను%ౌ%.అధ్యక్షులుగా.. నంబూరి శ్రీనివాసరావు..ఉపాధ్యక్షులుగా ఖాజా సైదారావు . .ప్రధాన కార్యదర్శి గావజినేపల్లి రవి కుమార్.. కోశాధికారిగాఇనగుర్తి వెంకట నాగేశ్వరరావు..సంయుక్త కార్యదర్శిగా%ౌ%గజ్జల భాస్కరరావు%ౌ%.అర్గనైజ్ సెక్రటరీగా%ౌ%గ్రంధే విశ్వేశ్వరరావు..ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు%ౌ%మిగిలిన కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటిస్తాముఈ కార్యక్రమంలోనూకల వాసు,కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు,నూకల ప్రసాద్,కాటేపల్లి రామకృష్ణ, కొల్లా రాంబాబు,దారా వెంకట కృష్ణ,కొమిరిశెట్టి శ్రీధర్,కొప్పురావూరి శబరి నాథ్,కొణతాలపల్లి సుజిత్,వజినేపల్లి చక్రవర్తి ,వనమా వెంకటేష్,నాళ్ల గంగాధర్,కొదుమురి రవి,తెల్లాకుల సందీప్,మిట్టపల్లి విజయ్,బండారు భాస్కరరావు,గజ్జల నాగేశ్వరరావు,వనమా శేఖర్,వజినేపల్లిరామ కోటేశ్వరరావు,గజ్జల కృష్ణమూర్తి,కటకం నరసింహారావు, దారా మోహనరావు,దారా రవి,దారా శ్రీనివాసరావు,చల్లా వేంకట రమణ,నాళ్ళ నాగేశ్వరరావు,నాళ్ళ రమేష్,నాళ్ళ సాంబశివరావు,లగడపాటి బోసు,గ్రంధే లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపలటీ బరిలో రేచర్ల వెంకటేష్..

- రాజకీయాలకు అతీతంగా వెంకటేష్ కు పెరుగుతున్న మద్దతు..
- బరిలో నిలవాల్సిందే అంటున్న యువత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీలో పలు జనరల్ వార్డులపై యువ నాయకుడు యూత్ మంచి ఫాలోయింగ్ ఉన్న యువకుడు కష్టం వస్తే మేమున్నామని అండగా ఉండే సోదరులలో ఒక్కడైనా రేచర్ల స్వామి సీతమ్మ దంపతుల రెండవ కుమారుడైన రేచర్ల వెంకటేష్ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల భారీలో నిలవనున్నాడు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని పలు జనరల్ వార్డులలో రేచర్ల వెంకటేశును బరిలో నింపేందుకు స్నేహితులు పలువురు రాజకీయ నాయకులు రాజకీయాలకు అతీతంగా బరిలో నింపేందుకు పూర్తిస్థాయిలో సలహాలు చేస్తున్నారు, రేచర్ల వెంకటేష్ స్థాయిలో ఉన్న ఓ రాజకీయ నాయకుడు ముఖ్య అనుచరుడు లా ఉన్నడు. . రేచర్ల వెంకటేష్ రేచర్ల శ్రీకాంత్ సోదరులతో ఓ బలమైన రాజకీయ పార్టీ సమావేలోచన జరిపి బరిలో దిగాలని చెప్పినట్లు సమాచారం. అయితే రేచర్ల వెంకటేష్ కు రేచర్ల యూత్ లో తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నాడనే బలమైన వాదన ప్రజల్లో వినిపిస్తుంది. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బరిలో నిలబడేందుకు రేచర్ల వెంకటేష్ కు పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. పలువురు రాజకీయాలకు కచ్చితంగా రేచర్ల వెంకటేష్ ను త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో నిలబడాలని విన్నపాలు కూడా వెలుగుతున్నాయి. అయితే పలువురు మాత్రం రేచర్ల వెంకటేష్ బరిలో నిలబడితే వార్ వన్ సై డే అనే వాదన కూడా వినిపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో యువ నాయకుడు రేచర్ల వెంకటేష్ రాజకీయ భవిష్యత్తు కు పునాది వేయనున్నట్టు తెలుస్తుంది.

## జమ్మికుంట మున్సిపాలిటీ పై కాషాయం జెండా ఎగరేస్తాం

- కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే అభివృద్ధి సాధ్యం,
- రాష్ట్రంలో కాంగ్రెస్ , టీఆర్ఎస్ ప్రభుత్వాల చేసింది ఏమీ లేదు.
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:

జమ్మికుంట బిజెపి పట్టణ మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశంబిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికలకు ఆశావహులు, పట్టణ పధాదికారులు, బూత్ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి జమ్మికుంట మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు ఏకతాటిపై ఉండాలని పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు .బిజెపి పార్టీ సిద్ధాంతాలతో పనిచేసే ప్రతి కార్యకర్తకు కౌన్సిలర్ గా అవకాశం పార్టీ కల్పిస్తుందని, జమ్మికుంట టౌన్ లో ఏలాంటి విభేదాలు కార్యకర్తల మధ్య లేవని, పార్టీకోసం పనిచేసే వారికి అవకాశం ఉంటుందని తెలిపారు, జిల్లా, పట్టణ పార్టీ అధ్యక్షుల అనుమతి లేకుండా వర్గం పేరుతో, టికెట్ల పేరుతో హామీలు ఇచ్చేవారిని, ఒకరి ఇద్దరి ఉనికి కోసం పార్టీ కార్యకర్తలను గందరగోళం సృష్టించే విధంగా నడిచే నాయకులను నమ్మి మోసపోవద్దని ఆకుల రాజేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, ఓటరు లిస్టు పరిశీలించి, అభ్యంతరాలను 5తారీఖు లోపల అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు .ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకుర్, కైలాసకొటి గణేష్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోరపల్లి విద్యార్థిని ఎంపిక..




కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని పింగిలి అక్షిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కేత్రి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు జి శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం తేది 27 నుండి 29 డిసెంబర్ వరకు మినీ స్టేడియం నారాయణపేట జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ యు- 14 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు , ఈ పోటీల కు ఎంపికైన విద్యార్ధి నీ తేదీ 05-01-2025 నుండి 09-01-2025 వరకు రాజస్థాన్ రాష్ట్ర%శీ% లోని చిత్తూరుగర్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారు. జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక అవడం పట్ల జమ్మికుంట మండల విద్యాధికారిని. మంతెన హేమలత, పాఠశాల ఉపాధ్యాయురాలు శీలం పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ బండారి రజిత , సర్పంచ్ కందికట్ల మధు సుదన్, ఉప సర్పంచ్ రాజు యాదవ్, పాఠశాల ఉపాధ్యాయు బృందం, గ్రామప్రజలు అభినందించారు...

## మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి....

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

- మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాలు నివేద చట్టాల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం జిల్లా జడ్జి



పెద్దపల్లి, జనవరి-03:-
మహిళలు చట్టాల పట్ల కొంత అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జైలు లీగల్ సర్వీస్ అథారిటీ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వ అర్హెంటు స్కీములు, చట్టాల పట్ల అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ వంగార భవాని తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ,లి మహిళలు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మన చుట్టుపక్కల జరిగే హింస, చట్ట విరోధ కార్యక్రమాలను అడ్డుకోవడానికి మన వంతు ప్రయత్నం చేయాలని ఆమె తెలిపారు. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, జిల్లా బీసీ సంఘం చైర్మన్ అధికారి రంగారెడ్డి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఏర్పడి సత్యనారాయణ డిపిఎంలు వెంకటరమణ కే రవి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## కొవ్వూరి భార్గవిని అభినందించిన పవన్ కళ్యాణ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 వైరా (అక్షరం న్యూస్)
ఏనుకూరు మండల పరిధిలోని టి ఎల్ పేట గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో నాలుగవ వార్డు సభ్యురాలుగా గెలుపొందిన కొవ్వూరి భార్గవి గెలుపొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు. టి ఎల్ పేటలో కూటమి తరుపున జనసేన పార్టీ నుండి భార్గవి పోటీ చేశారు. శనివారం పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జనసేన పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ఆహ్వానించి అక్కడ అభినందించారు. దీనిలో భాగంగా కొవ్వూరి భార్గవిని కూడా పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి మహేష్, పాశం భరత్, గుగులోతు తరుణ్, మిర్యాల రామయ్య పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్ వి రమణమూర్తి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 (అక్షరం న్యూస్)
విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కాలమానిని ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్వీ రమణమూర్తి శనివారం ఖమ్మంలోని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ విశ్రాంత అడిషనల్ ఎస్పీలు ఎస్పీ ప్రతాపరెడ్డి, బి అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా విశ్రాంత డిఎస్పీలు సదానంద్ సింగ్, ఆకుల వెంకయ్య, మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

## తనుగుల గ్రామంలో సావిత్రిబాయ్ పూలే 195 వ జయంతి ఉత్సవాలు

- జయంతి ఉత్సవాల్లో హాజరై నివాళులు అర్పించిన వీరస్వామిగౌడ్ గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్ గౌడ్



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండలం తనుగుల గ్రామ పంచాయితీ ఆవరణలో సావిత్రి బాయ్ పూలే 195 జయంతి ఉత్సవాలు గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్ గౌడ్ అధ్యక్షతన పాలక వర్గం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా సర్పంచ్ జక్కే కిరణ్ గౌడ్ మాట్లాడుతు రాష్ట్రంలో మహిళలకు సమాన హక్కులు సమ న్యాయం జరిగిన రోజు సావిత్రి బాయ్ పూలే కి ఘనమైన నివాళి అన్నారు.ఈ సమావేశానికి విచ్చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్ తల్లి సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించి అనంతరం మాట్లాడుతు
ఆడపిల్లలకు చదువు వద్దు అన్న ఆ రోజుల్లో తను చదువుకొని తనే ఉపాధ్యాయురాలుగా మారి చదువు చెప్పిన మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు అని కొనియాడారు.మహారాష్ట్ర లోని పూణే పట్టణంలో 19 బాలికల పాఠశాలలు నెలకొల్పి వందలాది మంది బాలికలకు చదువు చెప్పిన సావిత్రి బాయ్ పూలే మనందరికీ ఆదర్శనీయురాలని వీరస్వామిగౌడ్ అన్నారు.1831జనవరి 3 తేదీన జన్మించిన సావిత్రి బాయ్ పూలే గారు సామాజిక సేవ చేస్తూనే పూణే పట్టణంలో ప్లేగు వ్యాధితో 1897 మార్చి 10వ తేదీన కన్నుమూసారని అలాంటి మహనీయురాలి గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుందని సావిత్రి బాయ్ ఆశయాలు కొనసాగించిన రోజే ఘనమైన నివాళి అని వీరస్వామిగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు పైడిపల్లి వెంకటేష్, కీర్తన, కుమారస్వామి, దాసరి రామకృష్ణ, వాసాల రాజు, తాళ్ళపెల్లి రాములు గౌడ్, జక్కే చిరంజీవి, జక్కే ప్రణయ్, దోనికల అనిల్, అంగన్వాడీ టీచర్లు అంబటి పద్మ, జైద సువర్ణ, ఆశ వర్కర్ గోల్లేని దీపిక, తదితరులు పాల్గొని సావిత్రి బాయ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని చదువాలి రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ సురేష్ గౌడ్

- చదువుతోనే మన తలరాత మారుతుంది..బంగారు భవిష్యత్ కొరకు విద్యార్థులు కష్టపడి చదువాలి



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్:
కసముద్రం మండలం ఉప్పరపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుర్ర సాయిలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్ ల పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మంకు చెందిన మాయ మస్తాన్ మ్యాజిక్ షో విద్యార్థులను అలరించింది పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సహకరించాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథి రైల్వే సర్కిల్ ఇన్స్ పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ మాట్లాడుతూ.... విద్యార్థులు లక్ష్యంతో చదువాలని ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించే వరకు ముందుకు సాగాలని అన్నారు గ్రామంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అందేలా గ్రామంలోని ప్రభుత్వ ఉద్యోగులం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రుల సునీతకుమారస్వామి, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, ఎంఈఓ కలేరు యాదగిరి, మజ్దూర్ యూనియన్ వరంగల్ బ్రాంచ్ సెక్రెటరీ యుగంధర్ యాదవ్, జోగు దాంగయ్య, మహేశ్వరచారి, గోపి నాథ్, సంపత్, నూకల వెంకటేశ్వర్లు, అనిల్, సందీప్, విజేందర్, శ్రీనివాస్, జ్యోతి, బాలకుమార్, మంద ప్రవీణ్, వినోద్ రాజు, సురేష్, ఎర్రుల మహేందర్, ఎస్వల్ల రాజు, మద్ది దేవేందర్, అరుణ, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ సెంటర్లు పరిశీలన



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మండలంలో రెండు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు మరియు,ప్రైవేటు డీలర్ల ద్వారా కేసముద్రం మండల రైతులకు గ్రామాల వారిగా రైతు భరోసా పోర్టల్ నుంచి రైతుల లిస్టులు ఒక రోజు ముందు గ్రామాలకు పంపించి శనివారం సుమారు 2844 బస్తాలను రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేయడం జరిగింది.కేసముద్రం మండల లోని వివిధ యూరియా పంపిణీ సెంటర్ల ను మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న పంపిణీ విధానాన్ని పరిశీలించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎవరు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండలానికి కావలసినటువంటి యూరియా రైతులకు విడతలవారీగా తెప్పించి పంపిణీ చేయడం జరుగుతుందని కావున రైతులు ఎవరు అధైర్య పడవద్దని వారు సూచించారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా పంపిణీ చేసే విధానంలో రెండో విడతలో ఉన్నందున త్వరలో యాప్ అందుబాటులోకి వస్తుందందున కేసముద్రం మండలంలోని ప్రతి రైతు గూగుల్ ప్లే స్టోర్ నుండి యూరియా బుకింగ్ యాప్ ను ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని అప్డేట్ చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి బి వెంకన్న, పోలీసు శాఖ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు, వ్యవసాయ విస్తరణ అధికారులు జీపీఓ పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:
జమ్మికుంట మహిళ సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు వివిధ ప్రజాసంఘాల నాయకురాలు బోయిని లావణ్య పింగిలి చైతన్యలతోపాటు మహిళా సంఘాల నాయకురాలు జమ్మికుంట ఎస్సై సతీష్ , ఏఎస్ఐ, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, భారత నాస్తిక సమాజం అధ్యక్షులు జీడి సారయ్య, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, మారముల ఆనందం, కాంగ్రెస్ నాయకులు సజ్జు, బొడిగే శ్రీకాంత్, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పాల్గొని పూలమాలలతో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి వారి ఆశలను కొనసాగించాలని అన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవం



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్లో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలని పేర్కొన్నారు.మహిళలకు విద్య లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదన్న ఆలోచనతో ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.మహిళలు విద్య, ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థిని సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

## సింగరేణి ఎస్ పి.సి, ఇతరుల పై దాడి...ఐదుగురిపై కేసు నమోదు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన సింగరేణి సంస్థలో ఎస్ %d% పి.సి జవాన్ గా విధులు నిర్వహిస్తున్న బోయిన ఓదెలు, ఇతర ఉద్యోగులపై పై దాడికి పాల్పడిన ఘటనలో ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ ఇంద్రసేన రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం సెకండ్ షిఫ్ట్ విధుల్లో భాగంగా మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి సూచనల మేరకు లోడింగ్ పాయింట్ వద్ద ప్యాక్ చేసిన వ్యాగన్ డోర్ ఓపెన్ చేశారు అనే సమాచారం మేరకు పరిశీలించేందుకు సంస్థ అధికారిక వాహనంలో బోయిన ఓదెలు, కె.రాజమౌళి, బి.రమణారెడ్డి (సెక్యూరిటీ గార్డ్), ఎం.శివ (ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్), కె.ఓదెలు (సెంట్రింగ్ మజ్దూర్) కలిసి వెళ్లారు. ఈ క్రమంలో సీఎస్పీ ఆవరణలో మద్యం సేవిస్తున్న ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులను ఇది నిషిద్ధ ప్రాంతమని హెచ్చరించగా, వారు గొడవకు దిగుతూ తిరిగి వస్తే చంపేస్తామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అదే వ్యక్తులుసిబ్బంది ని కొట్టాలనే ఉద్దేశ్యం తో కర్రలు, బండరాళ్లతో దాడికి పాల్పడగా కనపర్తి ఓదెలుకు చేయి విరగగా, ఎం.శివకు ఎడమ చెంపపై గాయం, మిగతా వారికి రక్త గాయాలయ్యాయి. సిబ్బంది సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అబ్బు, రోషన్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మిగతా ముగ్గురు పరారైనట్లు తెలిపారు. వీరు తరచూ మద్యం సేవిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా దాడి చేసి చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా యూనియన్ ధ్యేయం

- టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కేవీ రమణారావు
- జర్నలిస్టుల సమస్యల పై కలెక్టర్ కు వినతి పత్రం..
- జిల్లా సమాచార అధికారితో ప్రత్యేక సమావేశం ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 (అక్షరం న్యూస్)
ఖమ్మం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిజెఏ) బలోపేతం మరియు జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా కేంద్రంలో కీలక సమావేశం నిర్వహించారు టీజేఏ జిల్లా అధ్యక్షులు జి ఎన్ స్వామి ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం నగరంలోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు కె.వి. రమణారావు హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్న మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత పటిష్టం చేయాలని అన్నారు క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, హెల్త్ కార్డ్స్, మరియు ఇళ్ల స్థలాల సాధన కోసం భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు జర్నలిస్టులందరూ ఐకమత్యంతో ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమని అన్నారు. జర్నలిస్టు సమస్యలపై పోరాడటానికి మా యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఏ నిరంతరం కృషి చేస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అందేలా చూడటమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు జి. ఎన్ స్వామి మాట్లాడుతూ జిల్లాలో యూనియన్ విస్తరణకు మాతో కలిసివచ్చే జర్నలిస్టులతో జిల్లా నియోజకవర్గ స్థాయి మరియు ప్రెస్ క్లబ్ కమిటీలు త్వరలో ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య జర్నలిస్టులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం..**

టిజేఏ రాష్ట్ర అధ్యక్షులు కెవి రమణ రావు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం డి పి ఆర్ ఓ కార్యాలయం వెళ్లి డిపిఆర్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తోమటి గంగాధర్, మత్తి రామకృష్ణ, షేక్ యాకుబ్ పాషా, భూక్య ఉపేందర్, సంపత్ , మాధవరావు ఇతరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ..

- పాల్గొన్న వైరా ఎస్సై పుష్పాల రామారావు,
- ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానుయేల్.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 వైరా (అక్షరం న్యూస్)
వైరా మండల పరిధిలోని పాలడుగు,గొల్లెనపాడు గ్రామాల్లో గల గ్రేస్ సర్వీస్ సొసైటీ
డే కేర్ సెంటర్ల లో విద్యనభ్యసిస్తున్న 141మంది పేద విద్యార్థిని విద్యార్థులకు వైరా ఎస్సై పుష్పాల రామారావు, స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానుయేల్ వారి చేతుల మీదుగా దుప్పట్లు,గిఫ్ట్ ప్యాకెట్స్ ,బొమ్మలు, సబ్బులు, పేస్టులు,పౌడర్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రాంతాల్లో పేద విద్యార్థుల పట్ల ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు బిషప్ మారినేని జాకబ్ ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పి.రాము,జి. మురళీకృష్ణారెడ్డి, సెంటర్ల సిబ్బంది మోదుగు వినోద్ కుమార్,గంజి రోజమ్మ, తేల్లూరి రాజేష్, బేబి,సయ్యద్ మహబూబి, మణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు...


- భారీ ర్యాలీలో పాల్గొన్న...జిల్లా యువజన
- కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి
- మట్టా దయానంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..
- ఆయన ఫోటో ఫ్రేమ్ ను గిఫ్టుగా అందించిన అనిల్ చౌదరి



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 తల్లాడ (అక్షరం న్యూస్)
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం నూతనకల్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులుఅడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సత్తుపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో పట్టణంలో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అడపా అనిల్ చౌదరి మాట్లాడుతూ దయానంద్ ఎంతోమంది పేదలకు వైద్యం అందించి, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తన కుటుంబ సభ్యులందరూ పేదలకు అండగా సేవా సంస్థను స్థాపించి పదవిలో ఉన్నా, లేకపోయినా అనేక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఆయన మంచి ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం: మట్టా రాగమయి దయానంద్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ దయానంద్ ఫోటో ఫ్రేమ్ ను గిఫ్టుగా అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగాపురం ఉపసర్పంచ్ గుజ్జలపూడి చింటూ, కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు, శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేత్రదాతకు వందనం

- కుటుంబ సభ్యులకు జ్ఞాపకను అందజేత



ఓదెల/ పెద్దపల్లి జనవరి 02(అక్షరం న్యూస్)
నేత్రదాత నాగపురి కిష్టమ్మ సగృహంలో సంస్కరణ సభ
ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు నాగపురి కిష్టమ్మ ఇటీవల మృతిచెందగా తన నేత్రాలను సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులకు దానం చేశారు ఈ సందర్భంగా 11వ రోజు సందర్భంగా నేత్రదాత నాగపురి కృష్ణమ్మ సగృహంలో నేత్రదాతకు సంస్మరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మాచారి మాట్లాడుతూ ఇద్దరి అందులకు చూపులు ప్రసాదించేందుకు సహకరించిన కొడుకులకు కోడళ్ళకు మనుమలకు మనవరాలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అదేవిధంగా ప్రతి మనిషి చనిపోయిన తర్వాత అవయవాలను దానం చేస్తే ఎంతో పుణ్యమని కొంతమంది విలువైన శరీరాన్ని మట్టిపాలు చేయడం చాలా విచారకరమని దీనిపై పూర్తి అవగాహన చేసుకుని శరీరాన్ని అవయవాలను నేత్రాలను దానం చేసేందుకు ముందుకు రావాలని నేత్రదానం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు మృతి చెందిన కృష్ణమ్మ నేత్రాలను మరో ఇద్దరి అందులకు చూపులు కలిగిస్తుందని తన నేత్రాలతో మళ్లీ ప్రపంచాన్ని చూసే అదృష్టం కలుగుతుందని ప్రజలు దీనిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గోలి లింగారెడ్డి మరియు ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో నేత్రత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్ :-లిటిల్ సిటిజన్ స్కూల్ అమ్మినాపురం కేసముద్రం శనివారం సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలోనే మొట్టమొదటిగా స్త్రీల కోసం సావిత్రిబాయి పూలే పాఠశాలలు ఏర్పాటు చేసి కులాలకతీతంగా విద్యా బోధన చేసి చైతన్యవంతులను చేసినట్లుగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయి కోటేశ్వరులు, కరస్పాండెంట్ రాయి శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయినీలకు ఘన సన్మానం



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:
సావిత్రిబాయి పూలే 19వ జయంతి సందర్భంగాకరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పదిమంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఎంపిక చేసి కరీంనగర్ కలెక్టరేట్ లో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట కస్తూరిబా గాంధీ పాఠశాలలో పిజిసిఆర్టి ఫిజిక్స్ ఉపాధ్యాయురాలుగా గా పనిచేస్తున్న నీలోఫర్ సుల్తానా ను ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి అడిషనల్ కలెక్టర్ అశ్విని తనాజీ వకాడే జి సి డి ఓ కృపారాణి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల విద్యాధికారి మంతెన హేమలత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి 100 కేజీల బియ్యాన్ని అందజేసిన హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 3/అక్షరం న్యూస్ :-
ఇంటికన్నే గ్రామంలో మల్లూరి కుమారస్వామి మరణం కారణంగా కావున వారి యొక్క కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీ ల బియ్యాన్ని అందజేయడం జరిగింది .ఫౌండేషన్ అధ్యక్షుడు నలమాస సందీప్ ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం లెక్క ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ షరీఫ్,సహాయక కార్యదర్శి గంధసిరి మల్లేష్ , గణపారపు రమేష్,కోతి సాయిరాం,దొమ్మటి శ్రీకాంత్, కదిరిత్రివేణు చిత్రసాయి పాల్గొనడం జరిగింది.

## హుజురాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో ఇసుక క్వారీలపై ఆకస్మిక తనిఖీలు

- నాలుగు లారీల తనిఖీ -లోడ్ పరిమితి పరిశీలన
- ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.
- హుజురాబాద్ ఏసీపీ. మాధవి



కరీంనగర్/వీణవంక/జనవరి 03/అక్షరం న్యూస్:
హుజురాబాద్ ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో వీణవంక మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోతిరెడ్డి పల్లి, కొండపాక, చల్లూరు, మల్లారెడ్డి పల్లి గ్రామాల పరిధిలోని ఇసుక క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే సమయంలో రహదారులపై ప్రయాణిస్తున్న నాలుగు లారీలను ఆపి తనిఖీ చేసి, వాటిలో తరలిస్తున్న ఇసుక లోడ్ అనుమతించిన పరిమితిలో ఉందో లేదో అని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమతి పత్రాలు, రవాణా చలానాలు, వాహన లోడ్ పరిమితి వంటి అంశాలను అధికారులు తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై పూర్తిస్థాయిలో నియంత్రణ తీసుకువచ్చేలా రెడ్డిపల్లి, చల్లూరు, కొరపల్లి, నాగారం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ తెలిపారు. మండలవ్యాప్తంగా నిత్యం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఏసీపీతో పాటు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3/ తల్లాడ(అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు వేడుకలు తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తెలగవరం గ్రామం నందు యు.పి.ఎస్ స్కూల్ నందు విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పెన్సిల్లు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ సర్పంచ్ భూక్య కాళోజి. తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాసరావు, తూము నరసింహారావు,. నున్న వెంకటయ్య, దారెల్లి మస్తాన్, ఇలారుపు ఏసుదాసు, వారాల నరసింహారావు, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **4 లక్షల 17 వేల 175 రూపాయల పంచాయతీ నిధులు సొంత అవసరాలకు వాడకం**

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 03 అక్షరం న్యూస్‌బీ

గ్రామ పంచాయతీ నిధులు పన్ను దుర్వినియోగం చేసినందుకు సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్.టి.ఓ లో దాఖలు చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ పై నవంబర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజులలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ అంశంపై సుల్తానాబాద్ మండల పంచాయతీ అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లింపు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వసూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించారని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డబ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు.పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయలు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్ని తిరస్కరించి మొత్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వాడుకున్నట్లు తేలిందని కలెక్టర్ పేర్కొన్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## అన్నారుగూడెంలో గ్రామసభ...

- **కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపీపీ,అధికారులు....**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /జనవరి 3 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోఆ గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ అధ్యక్షతన శనివారం గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో పాలకమండలి సమక్షంలోగ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో తొలుత గ్రామ పాలకమండలి మరియు అధికారుల పరిచయ కార్యక్రమం జరిగింది.అనంతరం గ్రామాభివృద్ధి,మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం,విద్యుత్, మంచినీటి సౌకర్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ

ప్రతి ఒక్కరు గ్రామ శ్రేయస్సుకై పైన చర్చించిన విషయాలపై అంకితభావంతో పనిచేయాలని, దీనికి పాలకమండలి సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయా వార్డుల్లో వారి ప్రాతినిధ్య వార్డుల్లో ప్రతి విషయంపై అవగాహన కలిగి ఆయా వార్డుల సమగ్రాభివృద్ధికై పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు,ఎంఈఓ దామోదర్ ప్రసాద్,వార్డు సభ్యులు,పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పంచాయతీ సహా సిబ్బంది, అంగనవాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..

- **కాంగ్రెస్ నేత రాయల రాము ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3/తల్లాడ (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో పట్టణంలో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం రాము మాట్లాడుతూ దయానంద్ ఎంతోమంది పేదలకు వైద్యం అందించి, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తన కుటుంబ సభ్యులందరూ పేదలకు అండగా సేవా సంస్థను స్థాపించి పదవిలో ఉన్నా, లేకపోయినా అనేక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఆయన మంచి ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, హరీష్ రెడ్డి, జానీ పాషా, తదితరులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జననేత మాట్టా దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ


- **పంపిణీ చేస్తున్న..కాంగ్రెస్ పార్టీ నాయకులు**
- **ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని వెంగన్నపేటగ్రామం, వెంకట రాముని తండ లో ముందుగా ప్రముఖ సంఘ సేవకురాలు, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పించారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భర్త అయిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ లు శుభాకాంక్షలు తెలియజేసారు. మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా యు పి ఎస్ వెంగన్నపేట పాఠశాల మరియు యు పి స్ వెంకట్రాముని తండా పాఠశాల నందు 1 వ తరగతి నుంచి 7 వ తరగతి వరకు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు . పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు, ప్రజలు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మట్టా దయానంద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 వైరా (అక్షరం న్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ భర్త అయిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా వారిని కలిసి. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి వీరకృష్ణ దంపతులను సన్మానించిన ఎస్సి సెల్ నాయకులు సాధా మల్లయ్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామ సర్పంచ్ కోడూరి ఉమాదేవి, వీరకృష్ణ దంపతులను నూతన సంవత్సరాన్ని పురస్కరించుకునిఎస్సి సెల్ నాయకులు సాధా మల్లయ్య సతీమణి సాధా తిరుపతమ్మ దంపతులు సర్పంచ్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి మంచి పాలన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్నేపల్లి సీనియర్ నాయకులు వీరయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఇస్నేపల్లి లక్ష్మణ్, తోటపల్లి కృష్ణ, క్రిష్టపురం నాయకులు విలసాగరం శ్రీనివాసరావు, విలసాగరం వెంకటేశ్వర్లు (నడిపిఅబ్బాయ్ )విలసాగరం వెంకటరావు,గుండ్ల బాలకృష్ణ, ఇస్నేపల్లి శ్రీను, గొల్లమందల ఏసోబు,తెల్లపుట్ట డేవిడ్,రావూరి రామకృష్ణ, రంగా పాల్గొన్నారు..

## వైరా లో అభివృద్ధి కార్యక్రమాలు

- **శంకుస్థాపనకు విచ్చేయుచున్న...**
- **వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్**
- **పర్యటన విజయవంతం చేయండి.. కట్ల సంతోష్.**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 3 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో నేడు 20 వార్డుల నందు అభివృద్ధి కా ర్య క్ర మా ల కు విచ్చేయుచున్న వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోషక ప్రకటనలో తెలియజేశారు. దాదాపు మున్సిపాలిటీ పరిధిలో 25 కోట్లతో వైరా అభివృద్ధి ప్రదాత మాలోతూ రాందాస్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయించారని గతంలో ఎన్నడూ జరగని విధంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విశేష కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. కావున నేడు చేపట్టబోయే పర్యటనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని 20 వార్డుల నందు శంకుస్థాపన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## ఘనంగా వి కే ఎస్పీ జమ్మికుంట వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారం మహొత్సవం



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 03/అక్షరం న్యూస్:

జమ్మికుంట వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ కు 2026 సంవత్సరానికి అధ్యక్షులుగా గుండా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి సిరిపురం రాజేష్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, ఎల్లంకి ప్రదీప్,లతోపాటు వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, రివిజన్ చైర్ పర్సన్ రామిడి శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ అధికారులు కె వెంకటేశ్వర్లు, గంప సురేందర్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాస్, యాంసాని రమేష్ బాబు, బళ్ళు రమేష్, పుట్టూరి రమేష్, అయిత రమాదేవి, రావికంటి నీలకంఠం, గుండా కేదారి, అయిత స్వాతి, గార్లతోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వికేఎస్పి క్లబ్ సేవలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు...

# యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది
- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి-03 అక్షరం న్యూస్‌బీ

యూరియా కొరత అనే అసత్య ప్రచారాలు రైతులు నమ్మవద్దు అనిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.యాసంగి పంట సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్మార్కెటింగ్సొసైటీస్) ,ఎఫ్.పి.ఓ (రైతు ఉత్పత్తి దారుల సంస్థలు)లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.

ప్రస్తుతం మన పెద్దపల్లి జిల్లాలో 15 వేల 812 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ అప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చని తెలిపారు ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసం వ్యవసాయ శాఖా డైరెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలె జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -03(అక్షరం న్యూస్ )

దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, దేశంలో పాఠశాలలు నిర్మించి విద్యను అందించిన చదువుల తల్లి సంఘ సంస్కర్త అయినసావిత్రి బాయ్ పూలే 195వ జయంతి వేడుకలుముస్తాబాద్ మండలము నామాపూర్ గ్రామపరిధి లో రైస్ మిల్ చౌరస్తా వద్ద ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ముదిరాజ్ నాయకులు జ్యోతి రావు పూలె సావిత్రి బాయి పూలె విగ్రహాలకు ఘనంగా పూల దండలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయి పూలే కృషి మరువలేనిదన్నారు. ఆడపిల్లలకు విద్య నేర్పించడంలో ఆమె ముందున్నారని కొనియాడారు. మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పని చేశారని గుర్తుచేశారు. మహిళలు ఆమె అడుగుజాడల్లో నడువాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లోఅధ్యక్షులు నిమ్మల చంద్రం, రాజు దేవయ్య, శేఖర్ శ్రీనివాస్, యువత రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ డబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు గిస బిక్షపతి, నామాపూర్ ఉపసర్పంచి తాడేపు కొమురయ్య, గాడిచర్ల రామచంద్రం సోమరిపేట నర్సిములు, ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల విట్టల్ మాజీ అధ్యక్షుడు రాంగోపాల్ పుల్లూరు రవి, బద్ద వెంకట్ పర్స నర్సింలు వివిధ గ్రామాల పెద్దలు పాల్గొని ఘనంగా నివాళి అర్పించారు

## నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు

### అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి

ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.

## బంగ్లా ఆటగాడిని రిలీజ్ చేయండి'

### కేకేఆర్‌కు బీసీసీఐ ఆదేశం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలంలో బంగ్లాదేశ్ ఫాస్ట్‌బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ముస్తాఫిజుర్?ను తమ జట్టు నుంచి రిలీజ్ చేయాలని కేకేఆర్?ను ఆదేశించింది. ఒకవేళ వారు ప్రత్యామ్నాయంగా మరొక ప్లేయర్?ను కోరితే దానికి కూడా అనుమతిస్తుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తాజా పరిణామాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ నిర్ణయాన్ని బీజేపీ నేత సంగీత్ సింగ్ సోమ్ స్వాగతించారు. భారతదేశంలోని 100 కోట్ల మంది సనాతనుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలని తెలిపారు. 100 కోట్ల మంది భావోద్వేగాలను తేలికగా తీసుకోలేమని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న హిందువుల విజయమని అన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-03(అక్షరం న్యూస్)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్ లో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆమె యొక్క గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి వివరించారు..బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలు విద్యను అభ్యసించేలా ఎనలేని కృషిచేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం మహిళా ఉపాధ్యాయినీలకు శాలువాలతో సత్కారించారు విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, ఏకపాత్రాభినయం మొదలగు అంశాలపై కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం అందచేశారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ,పద్మ జ్యోతిరాణి, శంకరయ్య, రాజిరెడ్డి, లక్ష్మణ్, బాల్ లింగం, కిషన్ గోవర్ధన్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజశేఖర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్/జనవరి-03(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం గూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పొట్లపెల్లి కిషన్ తండ్రి దశదిన కర్మ కార్యక్రమంలో ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ మండల నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు పాల్గొన్న వారిలో ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, (మాజీ ఉప సర్పంచ్) వార్డు మెంబర్ శాడా శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు అవునూరి నవీన్, కేటీఆర్ సేన అధ్యక్షుడు వంగూరి దిలీప్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## 25వ సారి యువకుడి రక్తదానం

- పలువురికి ఆదర్శం



రాజన్న సిరిసిల్ల, జనవరి- 3 (అక్షరం న్యూస్) :

సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమవగా బుధవారం సిరిసిల్ల పట్టణం ప్రగతినగర్ కు చెందిన యువకుడు గడ్డం వెంకటేష్ "25 వ సారి" రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు.

ఈ సందర్భంగా స్థానిక 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు, మిత్రులు జక్కని రాజా రమేష్,

## లక్ష్మీపురంలో ఇందిరమ్మ మహాశక్తి చీరల పంపిణీ



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/ జనవరి 3/అక్షరం న్యూస్:

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఇందిరమ్మ మహాశక్తి చీరలను అర్హులైన మహిళలందరికీ అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మ్యాకల లావణ్య జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ జంగిలి తిరుపతి, వార్డు సభ్యులు పంచిక రజిత, మల్లేష్, బోయిని పూల ఐలయ్య, ఉమ్మారెడ్డి, చంద్రకళ, సమ్మిరెడ్డి కొండిల్ల అశోక్,నల్లకొండిల్ల సుజాత, స్వామి మరియు కార్యదర్శి మాదాసి ప్రసాద్, సీఏ లక్ష్మీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

రాగినేడు అభివృద్ధికి ప్రజలంతా భాగస్వాములవ్వాలి

## మొదటి గ్రామసభలో సర్పంచ్ సోమ కుమార్ పిలుపు



పెద్దపల్లి రూరల్ జనవరి 03 అక్షరం న్యూస్‌బీ

రాగినేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ సోమ కుమార్ అధ్యక్షతన తొలి గ్రామసభ ఉత్సాహంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామస్తులు, యువత, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించారు.గ్రామాభివృద్ధి కేవలం ఒక్కరితో సాధ్యం కాదని, ప్రజలంతా ఐక్యంగా ముందుకుసాగితేనే రాగినేడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవచ్చని సర్పంచ్ సోమ కుమార్ అన్నారు. ప్రజల సలహాలు, సూచనలతో పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు.గ్రామంలో తీవ్రంగా ఉన్న కోతుల బెడదపై గ్రామస్తులు సభ దృష్టికి తీసుకురాగా, ఈ సమస్యను ఇప్పటికే గుర్తించామని సర్పంచ్ తెలిపారు. త్వరలో అటవీ శాఖ అధికారులతో సంప్రదించి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం పంచాయతీలో నిధుల కొరత ఉన్న విషయాన్ని ప్రజలకు వివరించిన సర్పంచ్, నిధులు అందిన వెంటనే కోతుల నివారణతో పాటు ఇతర పెండింగ్ పనులకు తొలి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులు వచ్చే వరకు గ్రామాభివృద్ధిపై ఆసక్తి ఉన్న దాతలు ముందుకు వచ్చి సహకారం అందించాలని కోరారు.గ్రామంలో తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలువల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పనిచేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి సోనీ విజయ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-03(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో గున్నాల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త. మహిళ విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి శ్రీమతి సావిత్రిబాయి పూలే గ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయు రాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని అన్నారు.మాట్లాడుతూ%ౌ% సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు, నాయకులు చర్లపల్లి సుధాకర్ రెడ్డి,ఐదో వార్డు సభ్యులు బాధ నరేష్, ఊరడి రాజు ఒన్నజీ పేట కిరణ్ పడిగే మల్లయ్య గ్రామ కార్యదర్శి బాలకిషన్ ఏఈఓ నరేష్తరులు పాల్గొన్నారు

## కిష్టంపేటలో ఇందిరమ్మ మహాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం



కాల్వ శ్రీరాంపూర్/పెద్దపల్లి జిల్లా/జనవరి 3/అక్షరం న్యూస్:తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరమ్మ మహాశక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని కిష్టంపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పురుషోత్తం భాగ్య, రవీందర్, ఉప సర్పంచ్ కడెం మహేష్, వార్డు సభ్యులు గీస రాజు, మాదాసు హరీష్, అనిత, కవిత, శారద, సెక్రటరీ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ గీస దేవేంద్ర, గ్రామ సమాఖ్య గ్రూప్ అధ్యక్షులు అట్టేపల్లి సప్న, పురుషోత్తం రజిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కమ్యూనిజం అజరామరం







- పదవులకంటే ప్రజలే ముఖ్యం
- ఆర్ఎస్ఎస్, జనసంఘ్ ఏ నాడైనా ప్రజల కోసం పనిచేసాయా
- అసెంబ్లీకి రానివారు రాజీనామా చేయాలి
- ఆ 5 గ్రామ పంచాయితీలను తెలంగాణలో కలపండి
- శతవసంత ముగింపు సభను జయ ప్రదం చేద్దాం
- సిపిఐ నేత నారాయణ.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 3 /అక్షరం న్యూస్ – :

ఈ వందేళ్ల సుదీర్ఘ పయాణంలో పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చవిచూసిందని, రానున్న నవయుగం కూడా అజరామరమే అని, పదవులకంటే ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధానం అని సిపిఐ సీనియర్ నాయకులు, జాతీయ పార్టీ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డా.కే నారాయణ అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను చర్ల మండల కేంద్రం లో సిపిఐ జెండా ఊపి ఆయన ప్రారంభించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర రావు అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక పార్టీ కార్యాలయం నుండి వేలాది మందితో డప్పు వాయిద్యాలు కొమ్ము నృత్యాల నడుమ సభా ప్రాంగణం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. ఆర్ ఎస్ ఎస్, జన సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు దేశ ప్రజల శ్రేయస్సు కోసం ఏమైనా చేశాయా అని ప్రశ్నినించారు. దేశ ఐక్యత కోసం పాటు పడేది కమ్యూనిస్టులే అన్నారు. కమ్యూనిస్టులను నేడు అనేకమంది విమర్శిస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీని విమర్శిస్తే సూర్యునిపై ఉమ్ము వేసిన చందంగానే ఉంటుందని చెప్పారు. గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నాయని ఆ సమస్యను ఇరు ముఖ్యమంత్రులు పరిష్కరించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలానికి చెందిన ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని, ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన కారణంగా సరిహద్దులు గజిబిజిగా ఉన్నాయని వాటిపై పాలకులు మౌనంగా ఉండటం విడ్డూరంగా ఉండన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు అలిగి అసెంబ్లీకి రావడం లేదని, ప్రజా ధనంతో జీతభత్యాలు తీసుకుంటూ విలాసవంతమైన జీవితాన్ని అనుభవిస్తున్న వారు చట్టసభలోకి రాకపోవటం అన్యాయమని, అలాంటివారు వారి పదవులకు రాజీనామా చేయటం మంచిదని చెప్పారు. త్వరలో జడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని, గెలుపే లక్ష్యంగా బలంగా పనిచేయాలన్నారు. ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలి వస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపు నిచ్చారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి మున్నా లక్ష్మీ కుమారి, వీషంశెట్టి పూర్ణచంద్రరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయుమ్, అడ్డగర్ల తాతాజీ, నూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ నాని పల్లి భద్రం, పొడియం ఆదిలక్ష్మి, మల్లం నాగేశ్వరరావు, పాలెం సత్యనారాయణ, ఎస్.కె జాకీర్, కాకర్ల అన్నపూర్ణ, ఉప్పులూరి వెంకట నరసమ్మ, కోడిరెక్క రాజా రావు, సర్పంచ్లు నూపా సునీత, శ్యామల తిరుపతి రావు, ఉప సర్పంచ్ లు తది తరులు పాల్గొన్నారు.





## ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు సెంచరీలు

### రికార్డులు తిరగరాస్తున్న పడిక్కల్

### విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత సెంచరీ

టీమిండియా తలుపు తడుతున్న మరో యువ కెరటం దేవదత్ పడిక్కల్. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ 2025–26 సీజన్‌లో పడిక్కల్ తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. శనివారం త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో పడిక్కల్ మరో అద్భుతమైన సెంచరీ బాదాడు. కేవలం ఐదు మ్యాచ్‌ల్లోనే ఇది ఆయనకు నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ అసాధారణ ఫామ్ చూస్తుంటే, త్వరలో జరగబోయే న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో పడిక్కల్‌కు చోటు ఖాయమనిపిస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో త్రిపురతో జరిగిన ఐదో రౌండ్ మ్యాచ్‌లో కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (5), కరుణ్ నాయర్ (0) ఒకే ఓవర్లో అవుట్ కావడంతో జట్టు కష్టాల్లో పడింది. అయితే పడిక్కల్ ఏమాత్రం తొందరపడకుండా స్మరణ్ రవిచంద్రన్ (70) తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 120 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 108 పరుగులు చేసి జట్టు 332 పరుగుల భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో పడిక్కల్ ఫామ్ చూస్తుంటే బౌలర్లు గజగజ వణికిపోతున్నారు. టోర్నీలో ఆయన జార?ండ్‌పై 147 పరుగులు, కేరళపై 124 పరుగులు, పుదుచ్చేరిపై 113 పరుగులు, తాజాగా త్రిపురపై 108 పరుగులు. కేవలం తమిళనాడుపై మాత్రమే 22 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఒకే టోర్నమెంట్‌లో వరుసగా సెంచరీలు బాదుతూ విరాట్ కోహ్లీ, పృథ్వీ షా వంటి ఆటగాళ్ల రికార్డుల సరసన చేరుతున్నాడు. పడిక్కల్ క్లాసిక్ బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే ప్రత్యర్థి జట్టుకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. దేవదత్ పడిక్కల్ కేవలం ఈ టోర్నీలోనే కాదు, ఓవరాల్‌గా లిస్ట్–ఏ (వన్డే ఫార్మాట్) క్రికెట్‌లో భీభత్సమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 37 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 13 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు బాదాడు.

## సావిత్రి భాయి పూలె జయంతి ఘనంగా నిర్వహణ



మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి / జనవరి 3 /అక్షరం న్యూస్ –

బెల్లంపల్లి మండలం లోని మాలగురిజాల గ్రామపంచాయతీ పరిధిలో భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలె జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలగురిజాల గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామలత శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మనువాద అగ్రకుల అహంకారాన్ని ఎదురించి పోరాడిన మహనీయురాలు సావిత్రి భాయి పూలె అని అన్నారు. సమాజంలో స్త్రీల అభ్యుదయ, అభివృద్ధి కోసం జీవితాంతం పోరాటం చేసిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహిళా విద్యకు బాటలు వేసిన ఆమె త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, మాజీ ఎంపీటీసీ, యువజన కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు ముడిమడుగుల మహేందర్, మాజీ ఎంపీపీ %ఒ% అకెనపల్లి సర్పంచ్ సుధమళ్ళ వెంకటి, మాజీ ఎంపీటీసీ ధరణి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ ఇప్ప రవి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మరపాక వంశీ, వార్డ్ మెంబర్ ఆగిడి భీమరాజ్, 5వ వార్డ్ మెంబర్ చాపిడి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి దుగుట కిరణ్ పాల్గొన్నారు. అలాగే హెచ్ఎం శాంతి, ఉపాధ్యాయులు గంగాధర్, రజిత, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా సంధ్య, ఆశ వర్కర్ రాజేశ్వరి, ఎంపీడబ్ల్యూ సుమన్, తిరుపతి, భీమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని సావిత్రి భాయి పూలెకు ఘన నివాళులు అర్పించారు.

## విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అంగన్వాడి, మహిళ ఉపాధ్యాయురాల్లా కి సన్మానం
- ఘనంగా జరిగిన మహిళ ఉపాధ్యాయురాల దినోత్సవం వేడుకలు




పెద్దపల్లి ప్రతినిధి, జనవరి–03 అక్షరం న్యూస్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సావిత్రిబాయి పూలేజయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చాలా కృషి చేశారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళ ఉపాధ్యాయులను, అంగన్వాడి ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త మల్లేశం , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం ఆవరణలో మొక్కల నాటకం



మంచిర్యాల జిల్లా /మందమర్రి / జనవరి 3/ అక్షరం –

మందమర్రి మండలంలోని బురదగూడెంలో కొలువై ఉన్న త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయం ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కామాఖ్య దేవాలయ చైర్మన్లు సతీష్ భవాని, రాజా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భవాని రాజా మాట్లాడుతూ, అస్సాంలోని కామాక్షి అమ్మవారి దేవాలయం తర్వాత మందమర్రిలో రెండవ కామాఖ్య దేవాలయం ఏర్పడటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి దేవాలయంలో మొక్కలు నాటడం ఎంతో గొప్ప కార్యక్రమమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మొక్కలు నాటి ప్రకృతికి సేవ చేస్తున్న ప్రకృతి ప్రేమికులు, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కు కామాఖ్య అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్‌తో పాటు ఎర్ర రజిత, బోర్గం ముకేశ్, దేవాలయ పండితులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 3 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలను నాటి, పండ్లు, స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లోను, రాజకీయాల్లోనూ రాణిస్తున్న ఆయన ఎంతోమందికి చేయూతగా ఉన్నారని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోదూరు సత్యనారాయణ, వార్డు మెంబర్లు పసుపులేటి రత్తయ్య, శీలం అంజి రెడ్డి,బొగ్గుల లక్ష్మి, నంధ్యాల జమున,కనపర్తి వెంకటరత్నం, కిన్నెర తిరుపతమ్మ, జంగం రామాస్వామీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రామగుండంలో లయన్స్ క్లబ్ ఆహార సేవా కార్యక్రమాలకు శ్రీకారం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



లయన్స్ సంస్థ పిలుపు మేరకు ఆకలి నివారణ లక్ష్యంగా జనవరి 3 నుంచి 11 వరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ రామగుండం మగువా ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల ప్రత్యేక సేవా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల తొలి రోజున లయన్స్ సేవా కేంద్రంలో పేద, అవసరమైన 120 మందికి పులిహొర పంపిణీ చేశారు. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడం, జంక్ ఆహారాన్ని నివారించడం, రైతులకు మద్దతు, సామూహిక భోజనాలు, పిల్లలు మరియు గర్భిణీ, పాలిచ్చే మహిళల్లో పోషకాహార లోపంపై చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు బీనా సింగ్, కార్యదర్శి అట్లూరి శశికళ, జోన్ చైర్‌పర్సన్ జి. సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షురాలు గత ఆరు నెలల్లో క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాల ద్వారా 49 వేల మందికి పైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో సహకరించిన సభ్యులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన మోటారు వేసి నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ అశోక్ పటేల్



మద్నూర్ / జనవరి 03 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

నీటి సమస్య ఉన్నటువంటి 8వ వార్డు పరిధిలో ప్రజలకు అవసరమగు నీటి కొరత లేకుండా గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్ నూతన మోటార్ వేసి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది. శనివారం రోజున మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో డోంగ్లీ రోడ్డుకు ఉన్నటువంటి నీటి తోట్టే వద్దా ఉన్నటువంటి బొర్ చెడిపోవడం తో వార్డు మెంబర్ రవీందర్ సర్పంచ్ దృష్టికి తీసుకోవెళ్లారు. సర్పంచ్ తక్షణమే స్పందించి గ్రామ ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా నూతన మోటార్ వేసి బొర్ చాలు చేయడం జరిగింది. ఈ బోర్ నీరు మార్కెట్ సముదయానికి, స్మశాన వాటిక కొరకు, వ్యవసాయా రైతన్నలకు, పశువులకు ఈ బొర్ నీరు ఉపయోగంలోకి రావడం జరుగుతుంది. నూతన మోటార్ వేసి నీటి సమస్య తీర్చిన సర్పంచ్ అశోక్ పటేల్ కార్యాచరణ కు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అశోక్ పటేల్, వార్డు మెంబర్ రవీందర్, మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, జుబ్రే సురేష్, కామట్ వార్ సాయి బాబా, కాంత గౌడ్ ,, అంజప్ప, సబడే అవినాష్, మోసిన్, నాగనాథ్ జంషెడ్ వార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశాబ్దాల మావోయిస్టు అజ్ఞాత జీవితానికి తెర

- **రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు**
- **భార్య ఈశ్వరితో కలిసి డీజీపీ ఎదుట సమర్పణ**

దొమ్మటి రాజేష్ పెద్దపల్లి ప్రతినిధిబీ

మావోయిస్టు ఉద్యమ చరిత్రలో కీలకంగా గుర్తింపు పొందిన మరో అధ్యాయానికి ముగింపు పలికింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఉమ్మడి కరీంనగర్%-%ఖమ్మం%-%వరంగల్ జిల్లాల కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, తన భార్య ఈశ్వరితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివారం హైదరాబాద్‌లో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో రాజిరెడ్డి, ఆయన భార్యతో పాటు పీఎల్‌జీఏ ముఖ్య నాయకుడు దేవా లొంగుబాటు పత్రాలు సమర్పించారు.



### అనారోగ్యం, అంతర్గత విభేదాలే కీలకం

గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రాజిరెడ్డి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం. అదే సమయంలో పార్టీలో ఉన్న మరో మావోయిస్టు నేత బడే చొక్కారావుతో ఏర్పడిన అంతర్గత విభేదాలు, నాయకత్వంపై అసంతృప్తి కారణంగా పార్టీపై నమ్మకం కోల్పోయిన రాజిరెడ్డి, చివరకు లొంగుబాటుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది.

### భార్య రాకతో నిర్ణయం పక్కాగా..

వైజాగ్‌కు చెందిన మావోయిస్టు నాయకురాలు ఈశ్వరి (ఎల్‌ఎల్‌బీ)తో రాజిరెడ్డి వివాహం జరిగింది. ఉద్యమంలో ఇద్దరూ కీలక పాత్ర పోషించారు. అయితే కొంతకాలంగా ఈశ్వరి వ్యవహారికంగా దూరంగా ఉండటంతో లొంగుబాటు ఆలస్యమైంది. ఆమె తిరిగి సంప్రదింపుల్లోకి వచ్చిన అనంతరం ఇద్దరూ కలిసి లొంగిపోవాలని నిర్ణయించినట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

### ఆసుపత్రి నుంచి వ్యూహాత్మక లొంగుబాటు..

అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరిన సమయంలో రాజిరెడ్డి పోలీసుల చేతికి చిక్కినట్టు సమాచారం. పోలీసులు అరెస్టు చూపించాలని నిర్ణయం తీసుకోవడంతో, తనతో పాటు మరికొందరిని తీసుకొస్తానని చెప్పి వ్యూహాత్మకంగా వ్యవహరించిన రాజిరెడ్డి, చివరకు వారితో కలిసి లొంగిపోయినట్టు తెలిసింది.

### కిష్టంపేట నుంచి అజ్ఞాతవాసం వరకు..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి డివిజన్ కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన రాజిరెడ్డి, 10వ తరగతి వరకు చదివారు. 1994లో అప్పటి పీపుల్స్ వార్ గ్రూప్‌తో సంబంధం ఏర్పరచుకొని కొంతకాలం కొరియర్‌గా పనిచేశారు. 1996లో పూర్తిగా అజ్ఞాతవాసంలోకి వెళ్లి మావోయిస్టు ఉద్యమంలో కీలక నేతగా ఎదిగారు.

### 30 ఏళ్లుగా పోలీసులకు కొరకరాని కొయ్య

మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ రాజు రెడ్డి, దాదాపు మూడు దశాబ్దాలుగా పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. భద్రతా బలగాలు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినా, పోలీసుల వ్యూహాలను ముందుగానే పసిగట్టి తప్పించుకుంటూ అజ్ఞాత జీవితం కొనసాగించాడు. పోలీసుల కదలికలను చిత్తు చేస్తూ పార్టీ కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించిన రాజు రెడ్డి, భద్రతా వ్యవస్థకు పెద్ద సవాల్‌గా మారినట్టు అధికారులు పేర్కొంటున్నారు.

### పార్టీ బలోపేతంలో కీలక పాత్ర

ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మావోయిస్టు పార్టీ నిర్మాణం, బలోపేతంలో రాజు రెడ్డి కీలక పాత్ర పోషించాడు. స్థానిక క్యాడర్ సమీకరణ, కమిటీ వ్యవస్థ బలోపేతం, ఆయుధ బృందాల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాల్లో అతడి వ్యూహాలు పార్టీకి బలాన్నిచ్చాయని సమాచారం. అజ్ఞాతవాసంలోనే ఉండి అనేక కీలక నిర్ణయాలకు దిశానిర్దేశం చేశాడు.

### పోలీస్ వలలను ఛేదించిన వ్యూహకర్త

రాజు రెడ్డిని పట్టుకునేందుకు పోలీసులు గత మూడు దశాబ్దాలుగా అనేక ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు. గాలింపు చర్యలకు ముందే సమాచారం అందుకోవడం, చివరి క్షణంలో మార్గం మార్చడం వంటి వ్యూహాలతో పోలీస్ వలలను ఛేదించాడు. ఈ క్రమంలోనే పార్టీ కార్యకలాపాలను విస్తరిస్తూ, భద్రతా బలగాలకు ఎదురుగా నిలిచే విధంగా పలు హింసాత్మక, విధ్వంసక చర్యలకు వ్యూహాత్మకంగా దిశానిర్దేశం చేసినట్టు పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి.

### భద్రతా వర్గాల్లో కీలక చర్చ

మూడు దశాబ్దాలుగా పోలీసులకు అందని నేత లొంగుబాటు భద్రతా వర్గాల్లో కీలక చర్చకు దారితీసింది. ఉమ్మడి జిల్లాల్లో మావోయిస్టు కార్యకలాపాలకు ఇది గట్టి ఎదురుదెబ్బగా, ఇతర అజ్ఞాత నేతలపై కూడా మానసిక ప్రభావం చూపుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఉమ్మడి జిల్లాల్లో ప్రభావం..

ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మావోయిస్టు కార్యకలాపాలకు నేతృత్వం వహించిన రాజిరెడ్డి, భద్రతా బలగాలకు ప్రధాన సవాల్‌గా మారిన అనేక ఘటనల్లో కీలక పాత్ర పోషించినట్టు పోలీసులు చెబుతున్నారు. ఆయన లొంగుబాటు మావోయిస్టు ఉద్యమానికి పెద్ద ఎదురుదెబ్బగా భద్రతా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# బస్సులకు ఫిట్నెస్ ఉండాలి...

- **డ్రైవర్లు అనుభవం కలిగి ఉండాలి...**
- **నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు..**
- **స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న...**
- **వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /జనవరి 3 /వైరా (అక్షరం న్యూస్)

విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్.

వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్ స్పాట్కస్ లు పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా మూడో రోజు వైరా రావణ యూనిట్ కార్యాలయంలో ఎదుట ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. ఇన్ఫోసిమెంట్లో భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తున్న వాహనాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్ స్పాట్కస్ లు మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు కార్యాలయం




నందు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. శనివారం కార్యాలయం ఎదుట విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా వసూల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు హొంగార్డు ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యనే విముక్తి మార్గంగా చూపిన సావిత్రిబాయి పూలే

- **సమతా సైనిక్ దళ్, తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**
- **ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**
- **ఆచరణలో పెట్టినప్పుడే వారికి నిజమైన నివాళి**
- **డా. మార్షల్ దుర్గం నగేష్, బందెల రాజశేఖర్, ఆరెల్లి మల్లేష్**

పెద్దపల్లి, టౌన్జ నవరి 3 అక్షరం న్యూస్‌బీ

మహిళలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు విద్య ద్వారానే సమానత్వం సాధ్యమని నిరూపించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సమతా సైనిక దళ్, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సమతా సైనిక్ దళ్, తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కుల%-%లింగ వివక్ష తీవ్రంగా ఉన్న కాలంలో బాలికల కోసం పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి సావిత్రిబాయి నాంది పలికారని తెలిపారు. సత్యశోధక్ సమాజం ద్వారా అంటరానితనం, వితంతువులపై జరుగుతున్న అన్యాయాలపై పోరాడి సమాజ మార్పుకు బాటలు వేసిన మహనీయురాలు అని కొనియాడారు. ఆమె జయంతిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, మహిళా విద్య, పేద విద్యార్థుల ప్రోత్సాహం,



సామాజిక సమానత్వం వంటి ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా మార్షల్ దుర్గం నగేష్, ఎస్సీ%-%ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర నాయకులు ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు రాజన్నతో పాటు సమతా సైనిక దళ్ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు

# హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి....

- మద్యం సేవించి వాహనాలు నడపవ వద్దు...
- ద్వి చక్ర వాహనదారులకు అవగాహన కలిగిస్తున్న...
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/జనవరి 3 /వైరా (అక్షరం న్యూస్) ద్విచక్ర వాహనదారులు. నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనివైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, (ట్రైనీ) వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దినేష్, స్పొట్కస్ లు పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు మూడవరోజు కార్యక్రమంలో భాగంగా వైరా రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో ద్వి చక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ .. ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్వి చక్రం వాహనాలపై వెళ్లేటప్పుడు డ్రైవర్ తోపాటు వ్యక్తికి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏమాత్రం కూడా వాహనం జోలికి వెళ్లకూడదన్నారు. మద్యం మానవుడిలోని నరాల్లోనికి వెళ్లి నిద్ర వ్యవస్థకు వెళు ్తందని, అలాంటప్పుడు నిద్రతోపాటు రాత్రి వాహనాలు వెలుగుల డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న సిగ్నల్స్ ను వాటి విలువను తెలుసుకోవాల్సిన అవశ్యకాత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్స్ సూచిక. బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు నున్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని. పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్సతో పాటు 108.101. 104 సమాచారం అందించి, వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఎంతో ఖర్చు పెట్టి వ్యయ ప్రయాసాలు ఓర్చి ఇంజనీర్, డాక్టర్ల ను తయారు చేస్తే వారు రోడ్డు ప్రమాదాలు వల్ల బల్తేతే ప్రభుత్వం ఖజానాకు భారీగా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఆ కుటుంబాలు వీధిన పడతాయని, వాటన్నిటిని గమనించి వాహనాలు నడపాలని సూచించారు. మన ప్రాణాలలో కాపాడుకోవడంతో పాటు ఎదుటి వచ్చే వారి ప్రాణాలను కాపాడుకోవడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ, వైరా యూనిట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రవతార - సావిత్రిబాయి పూలే

- సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ చైర్మన్ దుర్గం ప్రమీల నగేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి,, జనవరి 3: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

మహిళా విముక్తికి అక్షరమే ఆయుధమని విశ్వసించి, విద్యను సామాజిక విప్లవంగా మలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఆధునిక భారతదేశ ధ్రువతార సావిత్రిబాయి పూలే అని సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ చైర్మన్ దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా తన కుటుంబంతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలు ఆమె అని కొనియాడారు. 1848లో పూణేలో బాలికల కోసం భారతదేశంలోనే తొలి పాఠశాలను ప్రారంభించి, స్త్రీలకు విద్య ద్వారాలు తెరిచిన ధైర్యవంతురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. అప్పటి సామాజిక ప్రతిఘటనలు, అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా విద్య ద్వారానే మహిళలకు గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమని నిరూపించారని పేర్కొన్నారు. దళితులు, అణగారిన వర్గాలతో సహా అన్ని వర్గాల బాలికల కోసం 18కు పైగా పాఠశాలలను స్థాపించి, మహిళలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కుతుందని తెలిపారు. మహిళా హక్కులు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు 'మహిళా సేవా మండల్'ను స్థాపించి, భారతీయ స్త్రీవాద ఉద్యమానికి పునాది వేసిన నాయకురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని చెప్పారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడటం, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం, అంటరానితన నిర్మూలన కోసం తన ఇంటి బావిని దళితులకు అందుబాటులోకి తెరవడం వంటి సంస్కరణాత్మక చర్యలతో సమాజాన్ని చైతన్యవంతం చేశారని దుర్గం ప్రమీల నగేష్ గుర్తు చేశారు. తన రచనల ద్వారా సామాజిక అసమానతలపై గళం విప్పి, మహిళలకు ఆత్మవిశ్వాసం నింపారని తెలిపారు. భర్త మహాత్మ జ్యోతిరావ్ పూలేతో కలిసి సత్యశోధక్ సమాజ్ ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తూ, సామాజిక సమానత్వ సాధనకు దారిచూపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె ఆలోచనలు, ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని, ప్రతి మహిళ విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా, దుర్గం నగేష్, ఉపాధ్యాయునిలు తులసి, బేబీరాణి, జోష్ణ శ్రీ, సైనిక్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు

## మంచిగా చదివి సావిత్రి బాయి పూలే లాగా ఆదర్శంగా ఏర్పడాలి సర్పంచ్ ఉష




మద్నూర్ / జనవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ అధీనంలోని ప్రభుత్వ బాలుర త్రి - సంఘమం పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకల్లో సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, ఉప సర్పంచ్ వాటనల్ వార్ రమేష్ పాల్గొన్నారు. శనివారం రోజున పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి సర్పంచ్ పూలమాల వేసి నివాళు లార్పించడం జరిగింది. సభ కార్యక్రమం లో 10 వ తరగతి విద్యార్థులు, విద్యార్థిన్నిలకు పరీక్షల కొరకు ఊయోగపడే పరీక్ష ప్యాడ్ లు అందించడం జరిగింది. సర్పంచ్ ఉష మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను క్రమశిక్షణ తో వినాలని కోరారు. మంచిగా చదివి సావిత్రి బాయి దిశ నిర్దేశం చేసిన మార్గాలను అనుసరించి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. సర్పంచ్ ఉష ను పాఠశాల ఉపాధ్యాయురాలు శాలువా, పుష్పగుచ్చం అందించి సన్మానం చేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉపాధ్యాయులను సర్పంచ్ ఉష శాలువా, పుష్పగుచ్చం అందించి ఉపాధ్యాయురాలను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, ఉప సర్పంచ్ రమేష్ వాటనల్ వార్, సంగయప్ప, మాజీ ఎంపీటీసీ రాములు, జావీద్ పటేల్, రచ్చ కుషాల్, బండి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల్లపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ ఐ రాజు



మద్నూర్ /జనవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఉమ్మడి మండలమైన డోంగ్లీ మండలం లింబుర్ గ్రామంలో మద్నూర్ ఎస్. ఐ. రాజు సైబర్ నేరాల్లపై అవగాహన కల్పించడం జరిగింది. శనివారం రోజున గ్రామ ప్రజలకు సైబర్ నేరాళ్లు అమాయక ప్రజలకు చేసే మోసలను తెలియజేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా అనుచిత లింకులు ఓపెన్ చేయరాదని తెలిపారు. గ్రామంలో అనుచిత వ్యక్తులు కనబడ్డ అనుమానం వచ్చిన తక్షణమే 100 కు డైల్ చేసి తెలియజేయాలనీ కోరారు. అక్రమ రవాణా, జూదం, మట్కా లాంటి విషయాలపై చట్టపరమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామాలలో జూదలు పూర్తి స్థాయిగా నిషేదించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు, యువత కలిసి మెలిసి సోదర భావంతో ఉండాలని కోరారు. మీకు వచ్చిన సందేశం చాలా మంచిగా అనుపిస్తుంది అది మోసం అయ్యే అవకాశం ఎక్కువ అనే పోస్టర్లను ఎస్. ఐ. రాజు స్థానిక గ్రామ ప్రజల ద్వారా ఆవిష్కరించడం జరిగింది.

## కిడ్నీ వ్యాధిబాధితునికి ఆర్థిక సహాయం అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి

- రామగుండం మొత్తం కాలుష్యంతో నిండిపోయింది
- రామగుండంలో కాలుష్య రహిత పరిశ్రమలకు కృషి చేస్తానని హామీ
- వ్యాళ్ళ హరీష్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్లో రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయి డయాలసిస్ చికిత్స తీసుకుంటున్న చంద్రగిరి శశి ప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం కష్టంగా ఉందని వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డిని సాయం చేయాల్సిందిగా కోరారు, విషయం తెలుసుకున్న హరీష్ రెడ్డి శశి ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని ఆయన ఫౌండేషన్ ద్వారా 10000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు, ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో ఉన్న కాలుష్యం వల్ల ఎంతో మంది ప్రజలు క్యాన్సర్, అదేవిధంగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని భవిష్యత్తులో ఇలా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు, రామగుండంలో కాలుష్య రహిత పరిశ్రమలు రాడానికి కృషి చేస్తానని ,అదేవిధంగా కాలుష్యం మూలంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డ కుటుంబాలకు తప్పకుండా భవిష్యత్తులో అండగా నిలుస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి తో పాటు 32(ఓల్డ్)వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్, ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాముతో పాటు, సభ్యుడు యుగేందర్ అదేవిధంగా బి ఆర్.ఎస్ పార్టీ నాయకులు కొండ సురేష్ ,అనిల్ ,రాజుల తో పాటు స్థానికులు పాల్గొన్నారు

## ఎన్టీపీసీ టౌన్షిప్ లో వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి పిటిఎస్ లోని అయ్యప్ప ఆలయంలో శనివారం రాత్రి మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇండియన్ కాఫీ హౌస్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వామన శర్మ ఆధ్వర్యంలో మెట్ల పూజ తదితర పూజా విధానాలను భక్తిశ్రద్ధలతో కావించారు. అయ్యప్ప భజనలతో ఆలయం మార్మోగింది. కార్యక్రమంలో ఇండియన్ కాఫీ హౌస్ (ఐ సి హెచ్) ఇన్చార్జి కార్తికేయన్, జనగామ తిరుపతి కిషన్ రావు ఎన్టిపిసి అధికారులు, అయ్యప్ప మాలదారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి సర్పంచ్ అశోక్ పటేల్



మద్నూర్ / జనవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ పంచాయతీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్ర బాయి జయంతి నిర్వహించడం జరిగింది. ఉన్నత పాఠశాలలో సావిత్ర బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు సర్పంచ్ అశోక్ పటేల్ వేసి జయంతి నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలకు విద్యార్థినియులు శాలువా తో సన్మానం చేశారు. సభలో సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్ మలుకు, ఎంపీఓ వెంకట్ నర్సయ్య కు పాఠశాల హెడ్ మాస్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌడ్, తోటి ఉపాధ్యాయ బృందం సభ్యులు సన్మానం చేశారు. సభలో సర్పంచ్ అశోక్ పటేల్, సెక్రెటరీ హరీష్ మాట్లాడుతూ సావిత్రి బాయి మహిళ లోకానికి ఆదర్శం అనీ కొనియాడారు. ఆమె తొలి మహిళ టీచర్ గా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అప్పట్లో బాలికలు కూడా చదువుకోవాలని ఆమె కృషి చేసిన సేవాలను తెలియజేశారు. విద్యార్థినియులు కూడా ఆమె కు ఆదర్శంగా తీస్కొని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను మంచిగా విని జ్ఞాన బుద్ధితో ఉజ్వల భవిష్యత్తు ఏర్పార్చుకోవాలని కోరారు. విద్యార్థినియులు కూడా మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అశోక్ పటేల్ , ఉప సర్పంచ్ మలు కు , జుబ్రే సురేష్, కామట్ వార్ సాయి బాబా, సబడే అవినాష్, అంకుష్, అజయ్ టైలర్, చందర్, , ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## వెల్దిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జనవరి 03:

మహిళల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి అణగారిన వర్గాల ప్రజలతో పాటు మహిళలకు చదువు నేర్పించి వారి జీవితాలలో అక్షర జ్యోతులు నింపిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావి త్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం మండలంలోని వెల్ది గ్రామంలో ఆమె చిత్రపటానికి ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సావి త్రిబాయి పూలే ఆశయాల సాధన కోసం అందరూ అంకిత భావంతో కృషి చేయాలని, సాంఘిక సమానత్వం కోసం జీవితాం? తం కృషి చేసిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు జీడికంటి నాగరాజు, ఎడ్ల భార్గవి, మారపాక ఇందిర, సింగపురం అఖిల్. పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీ రాజ్ అధికారులు



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 3 అక్షరం న్యూస్

నూతన సంవత్సరం 2026 సందర్భంగా గౌరవ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారిని జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిపిఓ, డీఎల్పీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు కలిసి జిల్లా కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, డీఎల్పీఓలు దేవకీదేవి, కొమురయ్య, ఎంపీఓలు అనిల్ రెడ్డి, సుదర్శన్, కిరణ్, షబ్బీర్, సౌమ్య, మౌనిక, పవన్, రమేష్, సమిరెడ్డి, వేణు, సూరి, ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శులు నిశాంత్, అంజద్, సంతోష్, రవి, తదితర ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా పోటీ చేస్తే జాబ్ తీసేస్తారా..!

- **అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలి : తువ్వ సతీష్**



పెద్దపల్లి టౌన్డి సెంబర్ 28 అక్షరం న్యూస్

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల్లో సర్పంచిగా పోటీ చేసినందుకు, ఉద్యోగం తీసివేసిన బసంత్ నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని తువ్వ సతీష్ పెద్దపల్లి కలెక్టరేట్లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో పర్మినెంట్ ఉద్యోగిగా బసంత్ నగర్ గ్రామానికి చెందిన తువ్వ సతీష్ యాదవ్ పని చేస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తువ్వ సతీష్ పోటీ చేయగా షాకాజ్ నోటీస్ ఇచ్చి, కంపెనీ నుంచి తొలగించింది. సింగరేణి లాంటి సంస్థలోనే ఇటువంటి నిబంధనలు లేవని, ప్రవేట్ సంస్థ అయినా అల్ట్రాటెక్లో ఉద్దేశిక పూర్వకంగానే షోకేస్ నోటి జారీ చేసి ఉద్యోగం తొలగించారని, కావున నాయందు దయ తెలిసి నా ఉద్యోగాన్ని నాకు ఇప్పించి నా కుటుంబానికి సహాయం చేయాలని తువ్వ సతీష్ జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం సమర్పించారు.గతంలో ఇదే కంపెనీలో పనిచేసిన పాలకుర్తి గ్రామానికి చెందిన దుర్గం జగన్, రావుల నారాయణ, ఆసం లింగయ్య, తక్కలపల్లికి చెందిన అప్పసూ బక్కయ తదితరులు పోటీ చేసి గెలిచారు. తదనంతరం తిరిగి విధుల్లో చేరి కార్మికులు గా పని పనిచేశారని తువ్వ సతీష్ గుర్తు చేశారు. కావున నా ఉద్యోగం నాకు ఇప్పించి న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ కి విన్నవించుకున్నారు.

# ఆడవారి ఆత్మ గౌరవం సావిత్రి బాయ్ పూలే

- **చొప్పదండి లో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం**



చొప్పదండి /కరీంనగర్,జనవరి 03 (అక్షరం న్యూస్ )

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రి భాయ్ పూలే జయంతి కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ దేశం లో తొలిసారిగా అన్ని కులాల ఆడవారి మీద జరిగే ఆకృత్యాలకు వ్యతిరేకంగా, ఆడవారి ఆత్మ గౌరవం కోసం, వారి చదువు కోసం, వారి హక్కుల కోసం తన మరణం వరకు పోరాటం చేసిన అమ్మ సావిత్రి బాయి పూలే ఆశయాలను నేటి తరానికి గుర్తు చేస్తూ ఈ దేశపు అన్ని కులాల ఆడవారికి మొదటి మహిళా గురువు అని తెలియజేస్తూ వారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తు ఆ అమ్మ కృషి ఫలితంగానే ఈ రోజు మీరందరు చదువుతున్నారని,ఆ అమ్మ కృషి ఫలితంగానే ఈ రోజు మీకు సామాజిక స్పృహ విచ్చిందని ఈ రోజు మీరు అనుభవిస్తున్న సామాజిక న్యాయం , సామాజిక గుర్తింపు కూడా ఆ అమ్మ చేసిన త్యాగమే అని అన్నారు.మనందరికీ నిజమైన దేవత ఆ అమ్మ సావిత్రి భాయి పూలే ఆ అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే అని,ప్రతీ స్త్రీ ఈ నిజమైన దేవత గురించి తీసుకోవాలని అమ్మ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఇట్టి కార్యక్రమములో మండల అధ్యక్షులు కడారి గంగరాజు , ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్ , పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి చింటూ , మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ , రాజమల్లయ్య (రిటైడ్ ఎమ్ఈవో) రాజలింగం రిటైడ్ ఆర్టీసీ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి , నరేందర్,కుమార్,నవీన్, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, అనిల్, కిరణ్, ప్రేమ్ కుమార్, మహేష్,కరుణాకర్,దిలీప్,వివేక్,సన్నీ,శ్రీచైత్య కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

- **నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ జాతీయ కన్వీనర్**



జడ్చర్ల ప్రతినిధి

జడ్చర్ల పట్టణ కేంద్రంలోసావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజి జెడ్పి వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, నడిమింటి శ్రీనివాస్ నేషనల్ ధోబి రిజర్వేషన్ జాతీయ కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. సమాజం కోసమే జీవించి సమాజం కోసమే మరణించిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని, స్త్రీల జీవన స్థితిగతులు విద్య నేర్చుట ద్వారానే సాధ్యమవుతుంది, సావిత్రిబాయి పూలే సమాజంలో అలుపెరుగని పోరాటం చేశారని, బడుగు బలహీన వర్గాలకు విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే. అని పేర్కొన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో డి కృష్ణయ్య, కరాటే శ్రీనివాస్, దగ్గుల బాలరాజ్, జాంగిర్ భాష, రంగయ్య, కొంగలిమోహన్, రాజ్ శేఖర్ యాదవ్, గొడుగు నరసింహ, ఆంజనేయులు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ గడ్డం వంశికి రామగుండంలో ఘన స్వాగతం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం రామగుండం మండలం కుందనపల్లి పెట్రోల్ బంక్ వద్దకు చేరుకోగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ఎంపీ గడ్డం వంశికి నాయకులు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎంపీ గడ్డం వంశిని శాలువాతో సత్కరించి గౌరవం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాస శ్రీనివాస్ జీన్స్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచిపూడిలో విశ్వభారతి విద్యార్థులు గిన్నిస్ రికార్డు



జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్స్

: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన కూచి పూడి నృత్య ప్రదర్శనలో ఎన్టీపీసీ విశ్వభారతి విద్యా సంస్థలకుకు చెందిన విద్యార్థిని నక్షత్ర 9 వ తరగతి, శాన్విక ఫిఫ్త్ క్లాస్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు.నాట్యాచార్య దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో కఠిన సాధన చేసిన విద్యార్థులు కూచిపూడి నృత్యంలో విశేష ప్రతిభ కనబరిచి ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు.ఈనాట్యం నేర్చుకోవడానికి విద్యార్థుల తల్లిదండ్రులు రజిత నరేష్ లు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ,హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పాలకుర్తి మండల పెరిక సంఘం కమిటీ ఏర్పాటు..

- **రాష్ట్ర మహిళా నాయకురాలు చేతుల మీదుగా పెరిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ...**



జ్యోతి నగర్ ఎన్టి పిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కుక్కలగూడూరు గ్రామంలో పురిగరి క్షత్రియ పెరిక సంఘం పాలకుర్తి మండల కమిటీని అధికారికంగా ఏర్పాటు చేశారు...ఈ కార్యక్రమానికి పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కమిటీ సభ్యులకు ముఖ్య అతిథులు శు భాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, పెరిక సంఘం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు గ్రామ సర్పంచ్ మేడం దేవమ్మ -బాపన్న మరియు గోపు రామన్న,బోడకుంటి తిరుపతి,మేడం తిరుపతి, నల్లమల సాగర్,చెల్లె శీను, కందుల శీను, బోడకుంటి సత్తయ్య, బియ్యాల విటల్, పోతురాజుల శంకరయ్య,పత్తిపాక సుధాకర్, మేడం బాపు,ముద్దసాని సతీష్,బడుగు తిరుపతి, పతిపాక శంకరయ్య,నలిమల మల్లేష్, చెల్లె సత్తయ్య, మేడం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి లో కాకా వెంకటస్వామి మెమోరియల్ టీ20 క్రికెట్ సందడి




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

తెలంగాణ క్రికెట్ ప్రేమికులకు ఘనమైన క్రికెట్ పండుగకు ఎన్టిపిసి వేదిక కానుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాక వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ టీ20 లీగ్ తొలి దశ (ఫేజ్%-%2) పోటీలు జనవరి 4, 5 తేదీల్లో ఎన్టీపీసీ స్టేడియంలో జరగనున్నాయి. ఆదివారం జరుగుతున్న పోటీలకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత, ఎన్టిపిసి సెంట్రల్ ఎంబీసీ మెంబర్ బాబర్ సలీం పాషా హాజరవుతున్నారు.ఈ లీగ్‌లో రాష్ట్రంలోని ప్రముఖ జిల్లాల జట్లు తలపడనున్నాయి.జనవరి 4న ఉదయం 9.30 గంటలకు జరిగే తొలి మ్యాచ్‌లో నల్గొండ %-% ఆదిలాబాద్ జట్లు పోటీపడతాయి. అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు జరిగే రెండో మ్యాచ్‌లో ఖమ్మం %-% కరీంనగర్ జట్లు తలపడనున్నాయి.అలాగే జనవరి 5న ఉదయం 9.30 గంటలకు నిజామాబాద్ %-% వరంగల్ జట్ల మధ్య మూడో మ్యాచ్, మధ్యాహ్నం 1.30 గంటలకు రంగారెడ్డి %-% మహబూబ్‌నగర్ జట్ల మధ్య నాలుగో మ్యాచ్ జరగనుంది.ఈ మ్యాచ్‌లన్నీ ఎన్టీపీసీ స్టేడియం, (పెద్దపల్లి జిల్లా) లో జరగనుండటంతో, స్థానిక క్రీడాభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచే ఈ టోర్నమెంట్‌లో రసవత్తర పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మ్యాచ్‌లను ఆస్వాదించాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ పోటీలు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## రామగుండం నగర పలక సంస్థలో రెండవ రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 4, 5, 28,29,30 డివిజన్లలో రెండవ రోజు శనివారం సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. గోదావరి పుష్కర ఘాట్ , గంగా నగర్ ఫ్లై ఓవర్ , భీమయ్య కాలనీ , పవర్ హౌస్ కాలనీ , పాముల పేట , హౌజింగ్ బోర్డు కాలనీ ,లింగాపూర్ , ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధులు ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు మురుగు నీటి కాలువల్లో పూడిక తీసి తరలించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) . రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , సంపత్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సి ఓ లు ఊర్మిళ , శ్వేత , ఎకో వారియర్స్ ప్రతినిధి మహేందర్ , ఆర్ పి లు పాల్గొన్నారు. ఆదివారం 1, 6, 7, 8, 24, 31 డివిజన్లలో ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది

## విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం...

- **50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలి..**
- **సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు%ఌ% రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే శనివారం మర్యాద పూర్వకంగా కలిసి విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందించారు. ప్రధానంగా విశ్వబ్రాహ్మణులకు 50 సంవత్సరాల వయసు వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. అలాగే పుస్తె- మట్టలు తయారీ విషయంలో కేవలం వారికే అవకాశం ఇవ్వాలన్నారు. జువెల్లరీ షాపులలో వీటిని అమ్మకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వబ్రాహ్మణులు ప్రధానంగా సూక్ష్మ పరంగా(కంటిచూపు) పనులు నిర్వహిస్తారన్నారు. అందుకే కేవలం వీరి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రభుత్వ పరంగా ఉపాధి, భద్రతా కల్పించాలని సీఎం ను కోరారు. ఆయన వెంట పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, దానం నాగేందర్ తదితరులు ఉన్నారు.

## యూరియా అప్ తీసుకొచ్చి రైతులను మరోసారి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-03(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం యూరియ యాప్ తీసుకచ్చి రైతులను మరోసారి మోసం చేసింది అనిముస్తాబాద్ రైతుబంధు మాజీ అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన వర్షాకాలం పంటకు రైతులకు సరైన సమయంలో యూరియా అందించపోవడంతో పంట దిగుబడి రాక నష్టపోవడం జరిగింది అన్నారు.. ఈసారి కూడా మళ్లీ రైతులు యూరియా కొరకు పిఎసిఎస్ సెంటర్ ల దగ్గర, షాపుల దగ్గర లైన్లు కట్టడం వల్ల మరోసారి ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని, భయపడి యూరియా యాప్ పేరుతో కాంగ్రెస్ రైతుల్ని వంచించే ప్రయత్నం చేస్తుంది అని ఏద్దేవా చేశారు. పేద, మధ్యతరగతి, చిన్న సన్నకారు రైతులకు స్మార్ట్ ఫోన్ లు లేక, అవి ఉన్నా కొంతమందికి వాడరాక ఈ యాప్ లో యూరియా బుక్ చేసుకోవడం రాక తీవ్రంగా ఇక్కట్లు పడుతున్నారన్నారు. ప్రభుత్వము వెంటనే యాప్ ఆలోచనను విరమించుకొని, రైతులందరికీ యూరియా సక్రమంగా అందుబాటులోకి తీసుకువచ్చి, యూరియా అందించాలన్నారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ప్రభుత్వంపై మరోసారి యూరియా పోరాటం చేయడానికి సిద్ధమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, నూతన సర్పంచులు మాచెట్టి లచయ్య, చిగురు నరేష్, బొమ్మెన ఆంజనేయులు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు యండి. నవాజ్, గూడూరి భరత్, కొప్పు లక్ష్మణ్, ఎనగందుల నర్సింలు, ఎండి జహంగీర్, చిలువేరి ప్రశాంత్, దినేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ 2002 తో ఓటర్ల

# మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
- **15 రోజులలో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేయాలి**
- **ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన సీఈఓ**




పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-03 అక్షరం న్యూస్‌బీ

ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్రత వలన ఓటర్ల జాబితా 2025 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తోకలిసి వీసి లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. మన తెలంగాణ రాష్ట్రం ఎస్.ఐ.ఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే చేసిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70% మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 లింకేజీ ప్రక్రియలు బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి రోజుకు 30 ఎంట్రీలు టార్గెట్ గా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ.ఆర్ 2002 ను ఎస్.ఎస్.ఆర్ 2025 తో లింకేజీ ప్రక్రియ, అదే విధంగా 2002 ఓట్లతో కుటుంబ సభ్యుల లింకేజీ ప్రక్రియ పూర్తయి అధికారులు వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ జాబితా రూప కల్పన అధికారికంగా ప్రారంభం కాగానే అవసరమైన మేర ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చోప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




ములుగు/నూగూరు వెంకటాపురం/జనవరి 3/అక్షరం న్యూస్:-

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల విద్యా,సమానత్వం కోసం పోరాడిన యోధురాలు సావిత్రిబాయి పూలే అని మీసేవ నిర్వాహకురాలు చిట్యాల రోజా అన్నారు. శని వారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భం గా మండల కేంద్రంలోని చక్రి మీ సేవ కేంద్రం లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోజా,చక్రి దంపతులు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కోసి చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవయిత్రిగా స్త్రీ జాతి హక్కుల కోసం,మహిళ లను విద్యావంతులను చేయాలనే లక్ష్యంతో సమాజ కట్టుబాటులను సైతం ధిక్కరించి పోరాడిన ధీర వనిత అన్నారు. నేటి ఆధునిక స్త్రీలకు సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో సోనీ,శ్రీరామ్, మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ వేగవంతం పై బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-03 అక్షరం న్యూస్

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

శనివారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ 2025 ను వేగవంతం చేయాలని బూత్ స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ప్రతి బూత్ పరిధిలో తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి,100% మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటింటి సర్వే సమయంలో ఓటర్ల వివరాలు తీసుకుని జాబితా మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితాలో భాగంగా 2025 వ సంవత్సరంలోని ఓటర్లను 2002 ఓటర్ జాబితాలో మ్యాపింగ్ చేయుటకు తక్కువ పురోగతిలో ఉన్న బిఎల్ఓ ల పనితీరును పరిశీలించారు. నియోజక వర్గం పరిధిలోని బూత్ స్థాయి అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, తహసిల్దార్ రాజయ్య , మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలుకు సన్మానం



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 3, అక్షరం న్యూస్.

సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ 6వ వార్డులోని సుభాష్‌నగర్‌లోనీ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయురాలు బి.సునీత ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు న్యాథరి దేవేందర్, కుమార్, కోట శ్రీనివాస్, న్యాథరి శంకర్ ,ఆరెపెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

- **హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వు ఇచ్చి అభినందనలు**
- **ఉల్లంఘనకారులకు కౌన్సిలింగ్**
- **జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు**




పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 03 అక్షరం న్యూస్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి అభినందనలు తెలియజేశారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు రోడ్డు భద్రతపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో సుమారు 1 లక్షా 80 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, 3 లక్షల 60 వేల మందికి పైగా వికలాంగులుగా మారుతున్నారని పేర్కొన్నారు. మొత్తం మీద దాదాపు 5 లక్షల కుటుంబాలు రోడ్డు ప్రమాదాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయని, దీంతో అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609